RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:145 THURSDAY ,NOVEMBER 05 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :145 గురువారం, నవంబర్ 05, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI





సదర్ అంటే తెలంగాణ ఆత్మగౌరవం

ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా యాదవుల పండుగ వేడుకలు జరిపిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమితి ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో పాటు పలువురు మంత్రులు, ఇతర రాష్ట్రాల ప్రముఖ నాయకులు హాజరయ్యారు. సదర్ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులు కేటాయించిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సదర్ పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా మిగతా2లో



తెలంగాణ కేబినెట్ నేడు భేటీ

పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి సెక్రటేరియట్: తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం నేడు ముఖ్యమంత్రి అధ్యక్షతన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ భేటీకి రాష్ట్ర మంత్రులందరూ హాజరుకానున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, పాలనాపరమైన అంశాలతో పాటు పలు కీలక విషయాలపై కేబినెట్ విస్తృతంగా చర్చించనుంది. వివిధ ప్రభుత్వ శాఖలు సిద్ధం చేసిన ప్రతిపాదనలను సమీక్షించి, వాటికి ఆమోదం తెలిపే అవకాశం ఉందని సమాచారం. ప్రజా సంక్షేమం మరియు వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై కూడా ఈ భేటీలో నిర్ణయాలు తీసుకునే అవకాశముండటంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొంది. సమావేశం ముగిసిన అనంతరం కేబినెట్ తీసుకున్న ముఖ్యాంశాలు, నిర్ణయాల వివరాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడించనుంది.

పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలపై వామపక్షాల దృష్టి
కీలకంగా మారిన సీపీఐ, సీపీఎం ఓటు బ్యాంక్..
ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్.!

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం:

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, అందరి చూపు ఇప్పుడు వామపక్షాల వైపే మళ్లింది. రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గాల మద్దతు కలిగిన సీపీఐ, సీపీఎం పార్టీలు ఈ పోరులో ఎలాంటి దారి ఎంచుకోబోతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో అవగాహన మిగతా2లో



ఢిల్లీ నాయకుల ముందు రేవంత్, రాంచందర్ రావు, బండి సంజయ్ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు: కేటీఆర్ తీవ్ర ధ్వజం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రియాంక గాంధీ సెక్యూరిటీ బౌన్సర్లు నెట్టివేసే పరిస్థితి రావడంతో సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌లో ఉన్న గౌరవం ఏంటో తేలిపోయింది. అటు కేంద్ర మంత్రి బండి సంజయ్ అమిత్ షా ముందు బౌన్సర్‌లా వ్యవహరించడం, రాంచందర్ రావు తనకంటే చిన్నవాడైన అమిత్ షా కాళ్లకు దండం పెట్టడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిగజార్చడమే. కాంగ్రెస్ సంచులు మోస్తే, బీజేపీ చెప్పులు మోస్తోంది. పాలనను పక్కనపెట్టి వారానికి రెండుసార్లు ఢిల్లీ పర్యటనలు చేస్తూ రేవంత్ రెడ్డి "EMI ముఖ్యమంత్రి"లా వ్యవహరిస్తు న్నారు. అమిత్ షా ఉత్త చేతులతో వచ్చి వెళ్లారు తప్ప రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టైనా తేలేదు. మిగతా2లో

రాష్ట్రవ్యాప్తంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

●ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములు కావాలి
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక అవరోధాలు ఎదురైనా పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలన్న 2లో

రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో అక్రమ రేషన్ బియ్యం రీప్యాకింగ్ దందా బట్టబయలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి రంగారెడ్డి జిల్లా:

రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో పేదల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అక్రమ దందా అధికారుల తనిఖీల్లో వెలుగుచూసింది. రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నబియ్యంగా మార్చడమే కాకుండా, మార్కెట్లో విక్రయించే ప్రముఖ బ్రాండెడ్ సంచుల్లో రీప్యాకింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల సమయంలో సూర్యతేజ, 2లో

రూ.40 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన బజార్‌హత్నూర్ ఎస్ఐ..

ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్ స్పెక్టర్ జి. రమేష్ రూ 40 వేల లంచం



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు అందించిన వివరాల్లోకి వెళితే ఓ యువతి ఆత్మహత్య కేసులో ఫిర్యాదుదారుడి పేరు చేర్చకుండా ఉండేందుకు, అతని మొబైల్ ఫోన్ తిరిగి ఇచ్చేందుకు ఎస్ఐ మొదట రూ.50 వేలు డిమాండ్ చేశారు. బాధితుడి అభ్యర్థనతో ఆ మొత్తాన్ని రూ.40 వేలకు తగ్గించారు. ఏసీబీ పక్కా ప్రణాళిక ప్రకారం గ్రామ శివారులోని నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద సెంటరింగ్ బాక్సుల కింద నగదు ఉంచగా ఎస్ఐ రమేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి మిగతా2లో

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం



●ప్రయాణికురాలి దాడిలో గాయపడిన మహిళా కండక్టర్ ప్రవళిక మృతి
●మృతురాలి తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పొన్నం హామీ
●ఉస్మానియా మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి నివాళి అర్పించిన మంత్రి

ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎస్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చారు.

అమెరికన్లే టార్గెట్: భారీ కాల్ సెంటర్ మోసాన్ని ఛేదించిన ఈడీ

అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకున్న ఫేక్ కాల్ సెంటర్ స్కామ్
నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
ఇప్పటివరకు రూ. 261 కోట్లు కొల్లగొట్టినట్టు దర్యాప్తులో గుర్తింపు
అమెరికా ప్రభుత్వ అధికారులమని నకిలీ ఐడీలతో బెదిరించి మోసాలు
హవాలా, క్రిప్టో మార్గాల ద్వారా భారత్‌కు నగదు బదిలీ



తెలంగాణ పత్రిక : అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న భారీ ఫేక్ కాల్ సెంటర్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన నలుగురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసింది. హర్షిల్ నయన్ భాయ్ రావల్, జస్వంత్ సింగ్, చేతన్ ముంజల్, ప్రణవ్ పిఠాడియాలను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

సదర్ అంటే తెలంగాణ ఆత్మగౌరవం

ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో పాటు పలువురు మంత్రులు, ఇతర రాష్ట్రాల ప్రముఖ నాయకులు హాజరయ్యారు. సదర్ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు కేటాయించిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సదర్ పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ యాదవులకు తగిన గుర్తింపు, గౌరవం ఇస్తున్నామని చెప్పారు. మంత్రివర్గ సమావేశాన్ని కూడా వాయిదా వేసుకుని ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీగా ఎదగాలంటే మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ, మెట్రో రైలు విస్తరణ వంటి ప్రాజెక్టులు వేగంగా పూర్తికావాలని, అందుకు ప్రజలందరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. పశుసంపద అభివృద్ధితోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, యాదవులు రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ మాట్లాడుతూ, యాదవ సమాజ ఐక్యత దేశవ్యాప్తంగా విస్తరించాలని, జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ తరహాలో సదర్ వేడుకలు జరుపుకోవడం దేశంలోనే ప్రత్యేకమని ఉత్తరప్రదేశ్ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ కొనియాడారు. పోటీ ప్రపంచంలో యాదవులు విద్యాపరంగా, సామాజికంగా మరింత ఎదగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించగా, ఎలాంటి సవాళ్లు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అంతరించిపోతున్న ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. యాదవులంతా సంఘటితంగా ఉండి రాజకీయంగా సాధికారత సాధించాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.

పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, అందరి చూపు ఇప్పుడు వామపక్షాల వైపే మళ్లింది. రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గాల మద్దతు కలిగిన సీపీఐ, సీపీఎం పార్టీలు ఈ పోరులో ఎలాంటి దారి ఎంచుకోబోతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో అవగాహన కుదుర్చుకుని ముందుకు సాగిన వామపక్షాలు, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి అదే బంధాన్ని కొనసాగిస్తాయా లేక సొంతంగా బరిలోకి దిగుతాయా అనేది ప్రధాన ప్రశ్నగా మారింది. పట్టభద్రుల స్థానాల్లో వామపక్షాలకు, ఉపాధ్యాయ సంఘాలకు సాంప్రదాయకంగా ఉండే బలమైన ఓటుబ్యాంకు ఇతర ప్రధాన పార్టీల గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంటుంది. దాంతో ఎర్రజెండా ఏ వైపు మొగ్గు చూపినా ఫలితాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. కాంగ్రెస్, వామపక్షాల మధ్య గత కొంతకాలంగా సత్సంబంధాలు కొనసాగుతున్నప్పటికీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల విషయానికి వస్తే కాంగ్రెస్ తన సొంత అభ్యర్థులను నిలబెట్టే యోచనలో ఉంది. దీంతో సీట్ల సర్దుబాటుపై సస్పెన్స్ నెలకొంది. సీపీఐ, సీపీఎం కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపుతాయా లేక కాంగ్రెస్ మద్దతును కోరతాయా అనే దానిపై ఎడతెగని చర్చలు సాగుతున్నాయి. మరోవైపు, నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల డిమాండ్లు, విద్యా రంగంలోని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న వామపక్షాలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకున్న క్షేత్రస్థాయి బలాన్ని చాటుకోవాలని భావిస్తున్నాయి. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. మొత్తానికి ఈ పెద్దల పోరులో ఎర్రజెండా తన మార్క్‌ను ఎలా చూపుతుంది, కాంగ్రెస్‌తో పొత్తుతో ముందడుగు వేస్తుందా లేక ఒంటరిగానే సత్తా చాటుతుందా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

ఢిల్లీ నాయకుల ముందు రేవంత్, రాంచందర్ రావు, బండి సంజయ్ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రియాంక గాంధీ సెక్యూరిటీ బౌన్సర్లు నెట్టివేసే పరిస్థితి రావడంతో సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌లో ఉన్న గౌరవం ఏంటో తేలిపోయింది. అటు కేంద్ర మంత్రి బండి సంజయ్ అమిత్ షా ముందు బౌన్సర్‌లా వ్యవహరించడం, రాంచందర్ రావు తనకంటే చిన్నవాడైన అమిత్ షా కాళ్లకు దండం పెట్టడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిగజార్చడమే. కాంగ్రెస్ సంచులు మోస్తే, బీజేపీ చెప్పులు మోస్తోంది. పాలనను పక్కనపెట్టి వారానికి రెండుసార్లు ఢిల్లీ పర్యటనలు చేస్తూ రేవంత్ రెడ్డి "జువీ× ముఖ్యమంత్రి"లా వ్యవహరిస్తున్నారు. అమిత్ షా ఉత్త చేతులతో వచ్చి వెళ్లారు తప్ప రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టైనా తేలేదు. కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులపై కక్ష సాధిస్తూ రైతులను, ప్రజలను కాంగ్రెస్ ముంచుతోంది. కేసీఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లతో హైదరాబాద్‌కు నిరంతర నీరందిస్తే, ఇప్పుడు మళ్లీ తాగునీటి ఎద్దడి, విద్యుత్ కోతలు మొదలై ఇన్వర్టర్లు, జనరేటర్ల పరిస్థితి వచ్చింది. తీర్పు వచ్చిన 24 గంటల్లోనే మియాపూర్‌లో 550 ఎకరాల విలువైన భూములను విక్రయించేందుకు తొందర ఎందుకు? ఆ భూములను తెలంగాణ ఉద్యమకారులు, పేదలకు ఇంటి స్థలాలుగా ఇవ్వాలి. కేసీఆర్ లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తే, రేవంత్ ప్రభుత్వం ఒక్క ఇల్లయినా కట్టిందా? కట్టడం చేతకాక పేదల ఇళ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నారు. తులం బంగారం, ఇద్దరికి పింఛన్లు అని చెప్పి ప్రజలను మోసం చేశారు. ప్రశ్నలు అడిగితే సీఎం బెదిరింపులకు దిగుతున్నారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లికి చెందిన అవుకు దామోదర్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.)

రాష్ట్రవ్యాప్తంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక అవరోధాలు ఎదురైనా పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలన్న సంకల్పంతో ముందడుగు వేస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలి విడతలో ప్రభుత్వం 4,50,000 ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 2,21,500 ఇళ్లలో గృహప్రవేశాలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. మరో 1,90,000 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వెల్లడించారు.

దివ్యమైన దీపావళి సంబరాలు:

ఈ దీపావళి పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో గృహప్రవేశాలు పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి రోజున వేడుకలు జరపనున్నారు.

అందరూ భాగస్వాములు కావాలి:

శాసనసభ్యులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, గృహనిర్మాణ శాఖ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. లబ్ధిదారులతో కలిసి 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించి, వారి జీవితాల్లో కాంతులు నింపాలని ఆయన కోరారు..

రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో అక్రమ రేషన్ బియ్యం

రీప్యాకింగ్ దందా బట్టబయలు..

తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు అందించిన వివరాల్లోకి వెళితే ఓ యువతి ఆత్మహత్య కేసులో ఫిర్యాదుదారుడి పేరు చేర్చకుండా ఉండేందుకు, అతని మొబైల్ ఫోన్ తిరిగి ఇచ్చేందుకు ఎస్ఐ మొదట రూ.50 వేలు డిమాండ్ చేశారు. బాధితుడి అభ్యర్థనతో ఆ మొత్తాన్ని రూ.40 వేలకు తగ్గించారు. ఏసీబీ పక్కా ప్రణాళిక ప్రకారం గ్రామ శివారులోని నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద సెంటరింగ్ బాక్సుల కింద నగదు ఉంచగా ఎస్ఐ రమేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు.



కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం

ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎస్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆర్టీసీ తరఫున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం వద్ద అక్టోబర్ 25న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. టికెట్ డబ్బుల చిల్లర విషయమై ప్రయాణికురాలు మౌనికతో జరిగిన గొడవలో... ప్రవళికను కదులుతున్న బస్సు నుంచి కిందకు తోసేయడంతో ఆమె వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. పది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆమె కన్నుమూశారు. ఈ ఘటనపై ఇప్పటికే నిందితురాలైన ప్రయాణికురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అమెరికన్లే టార్గెట్: భారీ కాల్ సెంటర్ మోసాన్ని ఛేదించిన ఈడీ



అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న భారీ ఫేక్ కాల్ సెంటర్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన నలుగురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసింది. హర్షిల్ నయన్ భాయ్ రావల్, జస్వంత్ సింగ్, చేతన్ ముంజల్, ప్రణవ్ పిఠాడియాలను మనీలాండరింగ్ నిరోధక చట్టం (ప్రీమీూ) కింద అదుపులోకి తీసుకున్నట్టు హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. నిందితులను నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ కేసులో ఇప్పటికే జూలై–ఆగస్టు నెలల్లో వికాస్ నిమార్, తారాచంద్ నిమార్, మహ్మద్ ఇర్ఫాన్ అన్సారీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజా అరెస్టులతో ఈ కేసులో ఈడీ అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య ఏడుకు చేరింది. ఈ స్కామ్‌పై దర్యాప్తులో భాగంగా సెప్టెంబర్ 15న పాటియాలా, పుణే, చండీగఢ్‌లలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో సుమారు 220 మంది సిబ్బందితో నడుస్తున్న మూడు లైవ్ కాల్ సెంటర్లను గుర్తించి, పలు డిజిటల్ పరికరాలు, నగదు, రికార్డులను స్వాధీనం చేసుకుంది.

మోసం చేసే విధానం ఇది..

ఈ ముఠా పనితీరు అత్యంత వ్యవస్థీకృతంగా సాగినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. జర్మనీ, ఫిన్లాండ్‌లలోని సర్వర్ల ద్వారా సుమారు 20 లక్షల మంది అమెరికన్ల ఫోన్ నంబర్ల జాబితాను ఉపయోగించి ఆటో-డయలర్లతో కాల్స్ చేసేవారు. బాధితులకు వారి ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని లేదా వారి కంప్యూటర్‌లో వైరస్ ఉందని నమ్మించేవారు. అనంతరం, భారత్‌లోని కాల్ సెంటర్లకు కనెక్ట్ అయ్యే టోల్-ఫ్రీ నంబర్లకు కాల్ చేయమని సూచించేవారు.

కాల్ మాట్లాడే సిబ్బంది తమను డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (ణజూూ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, ట్రెజరీ వంటి అమెరికా ప్రభుత్వ సంస్థల అధికారులమని పరిచయం చేసుకునేవారు. నకిలీ ఐడీ కార్డులు, అధికారిక లేఖలు చూపించి బాధితులను భయపెట్టేవారు. డ్రగ్స్ లేదా మనీలాండరింగ్ కేసులతో సంబంధం ఉందని, అరెస్ట్ చేస్తామని, బ్యాంకు ఖాతాలు స్తంభింపజేస్తామని బెదిరించేవారు. ఈ వ్యవహారాన్ని రహస్యంగా ఉంచాలని చెప్పి, వారి డబ్బును 'ప్రభుత్వం వద్ద భద్రపరచాలి' అని నమ్మించి కొల్లగొట్టేవారు.

హవాలా, క్రిప్టో మార్గాల్లో నగదు బదిలీ

బాధితుల నుంచి బంగారం కడ్డీలు, కొరియర్లలో పంపిన నగదు, మనీ మ్యూల్ ఖాతాలకు బదిలీలు, బిట్‌కాయిన్ ఏటీఎంలలో డిపాజిట్లు, గిఫ్ట్ కార్డుల రూపంలో డబ్బును వసూలు చేశారు. అమెరికాలో సేకరించిన ఈ డబ్బును దుబాయ్, హాంకాంగ్‌లలోని కంపెనీల ఖాతాల ద్వారా, క్రిప్టో ఆస్తుల (ఖూణు) రూపంలోకి మార్చి, చివరకు హవాలా, అంగడియా మార్గాల ద్వారా భారత్‌కు తరలించినట్టు ఈడీ గుర్తించింది. ఈ ముఠా జూలై 2025 నుంచి సెప్టెంబర్ 2026 మధ్య కాలంలో 927 లావాదేవీల ద్వారా సుమారు 27.39 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 261 కోట్లు) కొల్లగొట్టినట్లు తేలింది. ఇప్పటివరకు 549 మంది బాధితులను గుర్తించగా, వారిలో చాలామంది 1940లలో జన్మించిన వృద్ధులే కావడం గమనార్హం. అరెస్ట్ అయిన ప్రణవ్ పిఠాడియా పాటియాలాలోని కాల్ సెంటర్లకు యజమానిగా, మేనేజర్‌గా వ్యవహరించినట్టు దర్యాప్తులో తేలింది. ఈ నేరంలో ప్రమేయమున్న మరికొందరిని గుర్తించేందుకు, అక్రమంగా సంపాదించిన ఆస్తుల జాడను కనుగొనేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

దీపావళి సందర్భంగా నిరుపేద కుటుంబాలకు వస్త్రదానం

-లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బాలాజీనగర్ సేవా కార్యక్రమం

కరీంనగర్ జిల్లా నవంబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



దీపావళి పండుగను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బాలాజీనగర్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమం నిర్వహించారు.మన ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్నప్పటికీ మంచి స్థితిలో ఉన్న పాత దుస్తులను సేకరించి, వాటిని అవసరమైన నిరుపేద కుటుంబాలకు అందించాలనే మంచి సంకల్పంతో క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని ముగ్దుంపూర్ ప్రాంతంలో ఉన్న ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న కార్మిక కుటుంబాలను గుర్తించి, వారికి వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు దుస్తులు, మహిళలకు చీరలు, పురుషులకు షర్టులు, ప్యాంట్లు, దుప్పట్లు తదితర వస్త్రాలను దాదాపుగా 100 మందికి సరిపడ దుస్తులు అందజేశారు. తమకు అవసరమైన సమయంలో కొత్త దుస్తులు అందడంతో కార్మిక కుటుంబాలు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మనకు పాతవిగా అనిపించే దుస్తులు మరొకరికి ఎంతో విలువైనవి కావచ్చు. మనకు అవసరం లేనివి మరొకరికి ఎంతో ఉపయోగపడవచ్చు. అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలందరూ తమ ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న మంచి స్థితిలోని దుస్తులను పారేయకుండా, అవసరమైన నిరుపేదలకు అందించాలని క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. పండుగ అంటే మన ఇంట్లోనే ఆనందం నింపుకోవడం కాదు, మన చుట్టూ ఉన్నవారి జీవితాల్లో కూడా ఆనందాన్ని పంచడమే నిజమైన పండుగ అని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. మన ఆనందాన్ని పంచుకుందాం... మరొకరి జీవితంలో వెలుగులు నింపుదాం!

" భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు వెంటనే విడుదల చేయాలి "

-తెలంగాణ లేబర్ యూనియన్ డిమాండ్!

కరీంనగర్ జిల్లా నవంబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలోని భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అర్హులైన కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేబర్ కార్డుల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వెంటనే కార్డులు మంజూరు చేయాలని, ఇప్పటికే లేబర్ కార్డులు కలిగి ఉండి సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు రావాల్సిన పెండింగ్ నిధులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు తమ కష్టార్జితంతో కుటుంబాలను పోషించుకుంటూ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం అందించాల్సిన వివాహ, విద్య, వైద్య, ప్రమాద బీమా, ప్రసూతి తదితర సంక్షేమ ప్రయోజనాలు సకాలంలో అందకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకున్న ప్రతి అర్హులైన కార్మికుడికి ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నిధుల విడుదలలో జాప్యం చేయకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ బాధ్యత. కార్మికులకు రావాల్సిన హక్కులు, సంక్షేమ ప్రయోజనాలు సాధించే వరకు తెలంగాణ లేబర్ యూనియన్ పోరాటం కొనసాగిస్తుంది.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అనవసరంగా బయటకు వెళ్లవద్దు.

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 4



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ప్రమాదాల నివారణకు పోలీసులు ఆయా రహదారులపై రాకపోకలను నిలిపివేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకూడదని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్న రహదారులపై ప్రయాణించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించకూడదని హెచ్చరించారు. పశువుల కాపరులు పశువులను వాగులు, వంకలు, నదుల సమీప ప్రాంతాలకు తీసుకెళ్లకూడదని, పొంగి పవహిస్తున్న నీటి ప్రవాహాలను దాటించే ప్రయత్నం చేయవద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైనప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, పిల్లలను నీరు నిలిచిన ప్రాంతాలు, చెరువులు, వాగుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరద నీటిలో రహదారులు దాటేందుకు ప్రయత్నించడం, నీటి ప్రవాహాల వద్దకు వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు చేపడుతున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉంటూ పోలీసుల సూచనలు, హెచ్చరిక లను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

రూ.1.43 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

-గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర, నవంబర్ 4:తెలంగాణ పత్రిక





పెద్దవంగర మండల కేంద్రంలో ఎక్సవి ఫైనాన్స్ నిధులు రూ.1.43 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నూతన భవనం ద్వారా మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి విలువైన స్థలాన్ని అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారి సేవాభావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు మురళి గౌడ్, స్థానిక సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్‌హెచ్‌ఓ మధుకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

మంగపేట, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):



మంగపేట పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన మధుకర్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్‌హెచ్‌ఓకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అనంతరం చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మంగపేట మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మరియు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యోరి యానయ్య, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగేంద్రబాబు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యురాలు పాయం అనిత, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు మురుకుట్ల నరేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, సింగిల్ విండో డైరెక్టర్ కొడం బాలకృష్ణ, జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి, కారుపోతుల నర్సయ్య, దామెర సారయ్య, ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మండవ రామకృష్ణ, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాసరావు, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ యర్రంగారి సురేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంపెల్లి వీరస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు మైప లాలయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు హిదయతుల్లా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బసారీకారి హరికృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, మండల నాయకులు సయ్యద్ హుస్సేన్, చిన్నపెల్లి రాంబాబు, పొట్రు సమ్మయ్య, కాటబోయిన నరసింహారావు, మహబూబ్ ఖాన్, తాతినేని హరికృష్ణ, ఎండీ పాషా, బొంబోతుల మురళి, చామకూరి కృష్ణ, లాజర్, మాటూరి పరమేష్, బట్ట రామారావు, కోరం లక్ష్మీపతి, ఆక సతీష్, గోమాసు లక్ష్మీనారాయణ, మేడిద సతీష్, ముక్కెర రాజు, మల్లెల కమలాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ ట్రాక్టర్లతో వాణిజ్య రవాణ

- మూడు ట్రాక్టర్లు సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) నవంబర్ 4



జయశంకర్ భూపాలపల్లి వ్యవసాయ అవసరాల కోసం వినియోగించాల్సిన ట్రాక్టర్ల తో వాణిజ్య రవాణా చేపడుతున్న వారిపై భూపాలపల్లి రవాణాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. వ్యవసాయ ట్రాక్టర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తూ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. పట్టణంలోని మంజూరు నగర్, బాంబులగడ్డ ప్రాంతాల్లో రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అవసరాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తూ మట్టి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫహీమ సుల్తానా, శ్రీనివాస్ పాల్గొన్నారు. వ్యవసాయ ట్రాక్టర్లను వాణిజ్య రవాణాకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై తనిఖీలు కొనసాగిస్తూ చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్. 4 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామానికి చెందిన చలచిమల బిక్షపతి చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి చనిపోయిన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి దహన సంస్కారాల నిమిత్తం 4000 రూపాయలు,అదేవిధంగా గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న 5000 రూపాయలు మొత్తం 9000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రఘుపతి, మాజీ ఉపసర్పంచ్, రాజ సెల్ మండల్ అధ్యక్షులు మిడ్డ చిన్నకేశవులు, నాయకులు ఎర్ర రాజీవ రెడ్డి, ఆశన్న, గొల్ల కృషయ్య, గుమ్మడి పెంటయ్య, కొట్ర రామకిష్టయ్య, మల్లేష్, శ్రీశైలం,జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి నవంబర్ 4 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో చలిచీమల బిక్షపతి మరణించడం జరిగింది ఈ విషయం గ్రామ ఉపసర్పంచ్ గుమ్మడి రాజు ద్వారా తెలుసుకున్న శ్రీమెక్స్ మినరల్ మైన్స్ డైరెక్టర్ బి.జంగారెడ్డి 10,000 పదివేల రూపాయలను ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది గ్రామ ఉప సర్పంచ్ గుమ్మడి రాజు సువైజర్స్ నర్సింహా, రామకృష్ణల ద్వారా అందజేయడం తో పాటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినె

గ్రామీణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





-రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం చేసిన -- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర, నవంబర్ 4:తెలంగాణ పత్రిక

పెద్దవంగర మండలం మోత్య తండా గ్రామంలో ఉపాధి హామీ పథకం (చీ=జు+హా) నిధుల నుంచి రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు కేటాయిస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాలు ప్రజా పరిపాలనకు కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు మరింత చేరువయ్యేలా పంచాయతీలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.నూతన భవనం అందుబాటులోకి రావడంతో గ్రామ పరిపాలన మరింత సులభతరం కావడంతో పాటు గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి గౌడ్, మండల మాజీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్ స్థానిక సర్పంచ్ గుగులోత్ కవిత యాకన్న వివిధ గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి నవంబర్ 4 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో చలిచీమల బిక్షపతి మరణించడం జరిగింది ఈ విషయం దీ=నా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ 3,000 రూపాయలుఅందజేయడం తో పాటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో ఎర్ర నరోత్తమ్ రెడ్డి, ఎర్ర జనార్దన్ రెడ్డి,,బత్తుల బాలకుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గుమ్మడి రాజు మిడత మల్లేష్ నాయకులు,, బ్రహ్మ చారి, గోసికె గిరి, గోసికె మధు, మధూరి శ్రీను, నగేష్,పిరికిరాల కృష్ణ , గుమ్మడి రామకృష్ణ,గొల్ల రాజు,చినుకుంట్ల రాజు,బత్తుల బాలకృష్ణ, గోసికే శ్రీను,, గోసికె మల్లేష్, ఉదరి కృష్ణయ్య, , ఉదరి పార్వతాలు, , పిరికిరాల శిలారి,.కుమ్మరి యాదయ్య.... తదితరులు పాల్గొన్నారు..

పదవ తరగతి పరీక్ష ఫీజు ఈ ఏడాది కూడా చెల్లిస్తా : బండి సంజయ్ కుమార్



కరీంనగర్ జిల్లా నవంబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ ఈ ఏడాది కూడా ఎగ్జామ్ ఫీజులు తానే చెల్లిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు ఈ నిర్ణయంతో రాజన్న సిరిసిల్లలో 3920 మంది విద్యార్థులు, కరీంనగర్లో 4356 మంది విద్యార్థులు, జగిత్యాలలో 1087 మంది విద్యార్థులు, సిద్దిపేటలో 1113 మంది విద్యార్థులు, హనుమకొండలో 463 మంది విద్యార్థులు, చొప్పున మొత్తం 10959 మంది పేద విద్యార్థులకు ఆర్థిక ఊరట కలకనుందని తను అభిప్రాయపడ్డారు దీనికి సంబంధించిన ఫీజు అమౌంటు సంబంధిత డిఇఓ లకు చెక్కు రూపంలో అందించనున్నారు.

ముఖ్యనాథస్వామి తృతీయ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



ధర్మసాగర్, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని కాకతీయుల కాలం నాటి శ్రీ ముఖ్యనాథస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాల పోస్టర్‌ను మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఆలయాన్ని పునరుద్ధరించి పునఃప్రాణ ప్రతిష్ఠ చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 16న వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ పునఃవ్యవస్థాపకులు శివసాని ప్రవీణ్ రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజాభిషేకాలు, రుద్రహోమాలు, స్వామివారి కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీవీకే కన్సల్టెన్సీ సీఈఓ వినోద్ కుమార్, రీజినల్ డైరెక్టర్ గీత రాజేష్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి ఆకారపు సురేష్, గౌరవ సలహాదారులు గొట్టిముక్కుల సురేష్ కుమార్, కాశిరెడ్డి రాజిరెడ్డి, అధ్యక్షులు కొన్నె రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు గూల్ల కొమురయ్య, మద్రిపల్లి రాజు, యాటల శివ, గుంటిపల్లి సంపత్, సులుగూరి భిక్షపతి, ఏతిరాజుల యాదగిరి, సిద్దెంకి సాయిలు, వేములకొండ భిక్షపతి, రవి, అంబీర్ రవి, బోడ ఐలయ్య, చిట్యాల రాజేష్, బండి వెంకన్న, పరకాల ఇస్తారి, గుంటిపల్లి నగేష్, కందుకూరి రమేష్ పాల్గొన్నారు.

తాళ్లపాయి గ్రామం వద్ద పాములేరు వాగు వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

-వరద ఉధృతి పెరిగితే ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలి.

-అధికారులకు ఆదేశాలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 4



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తాళ్లపాయి గ్రామంలోని పాములేరు వాగు వరద ఉధృతిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో వాగులో పెరుగుతున్న వరద ప్రవాహాన్ని, పరిసర ప్రాంతాల్లో వరద ప్రభావాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాములేరు వాగులో వరద ఉధృతి కారణంగా తాళ్లపాయి గ్రామం నుంచి బూర్గంపాడు వెళ్లే మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రజల భద్రత దృష్ట్యా ఈ మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. వరద ఉధృతి తగ్గే వరకు ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించవద్దని, ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. వర్షాలు ఇదే విధంగా కొనసాగి వరద ఉధృతి మరింత పెరిగితే స్థానిక ప్రజలను ముందస్తుగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా అవసరమైన సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీడీఆర్ఎఫ్, ఎస్డీఆంఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రజలు వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మురసు తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల సంరక్షణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి







-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు.

-సుజాతనగర్‌లో నేలకొరిగిన వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలన.

-వరి పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే బయటకు పంపించాలి.. మిరప మొక్కలకు ఆధారం కల్పించాలి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 4

మురసు తుఫాను ప్రభావంతో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సంరక్షించుకునేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తగూడెం మండలం సుజాతనగర్ గ్రామంలో నేలకొరిగిన వరి పంట పొలాలను చైతన్య రెడ్డి, కొత్తగూడెం వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ), సుజాతనగర్ మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల పరిస్థితిని, వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ, వరి పంట నేలకొరిగిన ప్రాంతాల్లో పొలాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే బయటకు పంపించాలని సూచించారు. నీరు ఎక్కువ సమయం నిల్వ ఉండకుండా మురుగు కాలువల ద్వారా నీటిని తొలగించాలని తెలిపారు. వరి కంకులు తడిసి ధాన్యం మొలకెత్తే పరిస్థితి ఉన్నచోట ఒక ట్యాంకు నీటిలో 100 గ్రాముల ఉప్పు కలిపి పిచికారీ చేయడం ద్వారా మొలకలు రాకుండా నివారించవచ్చని అన్నారు .మిరప పంట సాగు చేస్తున్న రైతులు భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నేలకొరిగిన మొక్కలను తిరిగి నిలబెట్టి కర్రలు లేదా ఇతర ఆధారాలతో కట్టుకోవాలని సూచించారు. మొక్కల మొదళ్ల వద్ద మట్టిని ఎగదోసి మొక్కలు పడిపోకుండా చూడాలని, చేలల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన పారుదల సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అధిక తేమ కారణంగా తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉన్నందున పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సలహా మేరకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో అధిక వర్షపాతం నమోదైన నేపథ్యంలో పంట నష్టంపై ప్రాథమిక అంచనాలు రూపొందించినట్లు బాబురావు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 1600 ఎకరాల్లో మినుము పంట, 1,500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలిస్తూ వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులు పంటల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన సాంకేతిక సలహాల కోసం సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఆ ప్రకటనలో కోరారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు

ముధోల్:04నవంబర్(తెలంగాణ పత్రిక)





ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మదయోల్ల రాజు బుధవారం తరోడ నుండి ముధోల్ కు ద్విచక్ర వాహనంపై వస్తుండగా రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సమీపంలో అదుపు తప్పడంతో కాలికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. వెంటనే 108 సిబ్బంది ఈఏంటీ మాధవ్,పైలెట్ వెంకటేష్ లు సంఘటన స్థలానికి చేరుకొని బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుని వద్ద ఉన్న రూ.9900 లను108 సిబ్బంది పోలీసులకు అందజేయడంతో వారిని పలువురు అభినందించారు

మురసు తుఫాన్ బీభత్సం వరద గుప్పిట్లో దమ్మపేట



-21 సెంటీమీటర్ల భారీ వర్షపాతం.. చెరువులకు గండ్లు, జలమయమైన లోతట్టు ప్రాంతాలు

-రాకపోకలు బంద్.. నీట మునిగిన పంటలతో రైతులకు కన్నీళ్లే మిగిలాయి

లిదమ్మపేట, నవంబర్ 04, తెలంగాణ పత్రిక

మురసు తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలాన్ని అతలాకుతలం చేశాయి. గత 24 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా జనజీవనం స్తంభించి పోయింది. దమ్మపేట మండలంలో ఏకంగా 21 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సమాచా రం. దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిపేట మునిగి, పేరంటాల చెరువు కట్ట తెగి శివాలయం, కళ్యాణ మండపం, మాదాల వారి ఇళ్ల పరిసరాలు జలమయమయ్యాయి. బస్టాండ్ నుంచి సెయింట్ మేరీస్ పాఠశాల వరకు ప్రధాన రహదారి ముంచె త్తింది, గాయత్రీ నగర్‌తో పాటు పలు కాలనీ ల్లోకి భారీగా వరదనీరు చేరింది. మండలంలోని పలు



గ్రామాల్లో చెరువులు, కుంటలు అలుగులు పారుతూ ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. స్తంభించిన రాక పోకలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునగ డంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపో యాయి. దురదపాడు సమీపంలోని మల్లెపువ్వు వాగు తో పాటు స్థానిక వాగులు, ఉపనదులు ఉధృతంగా ప్రవహిస్తూ రహదారులపైకి వరదనీరు చేరింది. దమ్మపేట నుంచి బయటకు వెళ్లే ప్రధాన మార్గాలు సైతం నీట మునగడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. వరద ఉధృతిని లెక్క చేయకుండా ప్రయాణాలు చేయవద్దని ప్రజలను హెచ్చరించారు. రైతులకు తీరని నష్టం అకాల భారీ వర్షాలు రైతులకు కన్నీళ్లను మిగిల్చాయి. చేతికొచ్చిన వరి, పత్తి, మిరప, అరటి, మొక్కజొన్న పంటలు నీట మునిగాయి. కోతలు పూర్తిచేసి ఆరబెట్టిన ధాన్యం సైతం వర్షపు



నీటికి తడిసి పోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరుగుతున్న బియ్యం ధరల నేపథ్యంలో చేతికొచ్చిన వరి పంట నీటి పాలవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం వరద పరిస్థితుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ మైకుల ద్వారా ప్రకటనలు చేయించారు. ప్రజలు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆర్డీవో, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్, తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్, సర్పంచ్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది, సంక్షేమ సంఘాల బాధ్యులు, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ రంగంలో ఆందోళనలు నెలకొన్న నేపథ్యంలో, మరోవైపు మురసు తుఫాన్ అతివృష్టి దమ్మపేట మండలాన్ని ముంచెత్తడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

భగవద్గీత పఠనంలో చిన్నారి శ్రీప్రియ సంచలనం!

-రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం..

-జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

-నవంబరు 21, 22 తేదీల్లో పుణెలో జరిగే పోటీల్లో ప్రతిభ చాటేందుకు సిద్ధం

సంగుమూరు, నవంబరు 4 (తెలంగాణ పత్రిక):

చిన్న వయసులోనే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అలవర్చుకుని భగవద్గీత పఠనంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన చిన్నారి శ్రీప్రియ జాతీయ స్థాయికి ఎంపికై ప్రశంసలు అందుకుంటోంది. చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి భగవద్గీత పఠన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. నవంబర్ 21, 22 తేదీల్లో మహారాష్ట్రలోని పుణెలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ వేదికపైకి అడుగుపెట్టడం చిన్నారి శ్రీప్రియ విజయానికి నిదర్శనంగా నిలిచింది. సిద్దిపేటకు చెందిన ఉపాధ్యాయ దంపతులు నాగేంద ర్, ప్రవంతిల పదేళ్ల కూతురు శ్రీ ప్రియ ఈ ఘనతను సాధించింది. శ్రీ ప్రియ ప్రస్తుతం సిద్దిపేటలోని మోడ్యులస్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతోంది. చిన్మయ మిషన్ ప్రతి సంవత్సరం భగవద్గీత పఠనంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తోంది. పాఠశాల స్థాయి నుంచి ప్రారంభమయ్యే ఈ పోటీలు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల వరకు కొనసాగు తాయి. ఈ క్రమంలో కడపలో నిర్వహించిన రాష్ట్రస్థా యి పోటీల్లో శ్రీప్రియ తన అద్భుతమైన పఠన ప్రతిభతో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుని రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో



జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించు కుంది. భగవద్గీత పఠనం కేవలం శ్లోకాలను వల్లె వేయడానికే పరిమితం కాదని చిన్మయ మిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో సత్ప్రవర్తన, మంచి నడవడిక, స్పష్టమైన ఉచ్చారణ, వాక్శుద్ధి, నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలో ఇది దోహదపడుతుందని తెలిపారు. అంతేకాకుండా ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం, ఆత్మవిశ్వా సం, మానసిక స్థైర్యం, సాంస్కృతిక అనుసంధానం పెరుగుతాయని వివరించారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా, స్థిరమైన మనస్సుతో ఎదుర్కొనే ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు భగవద్గీత పఠనం ఉపయోగ పడుతుందని పేర్కొన్నా రు. ప్రతి సంవత్సరం పాఠశాల, జిల్లా స్థాయిల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయిలో మొదటి, రెండో స్థానాలు సాధించిన వారికి జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ఈ ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచి శ్రీప్రియ జాతీయ స్థాయికి చేరుకోవడం విశేషం.

అభినందనల వెల్లువ....



రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన చిన్నారి శ్రీప్రియపై విద్యార్థులు, ఆధ్యాత్మికవేత్తలు, పలువురు ప్రముఖులు అభినందన లు కురిపించారు. పుణెలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే భగవద్గీతపై ఆసక్తి పెంచుకుని జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయమని కొనియాడారు.

విద్యార్థులు కష్టంగా కాకుండ ఇష్టపడి చదవాలి సంఘంపల్లి స్కూల్ ఆకస్మిక సందర్శన

-జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము

-పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి

జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదివి ఉన్నతంగా రానించాలని జగిత్యాల విద్యాధికారి రాము అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాము బుధవారం జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చదవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలంటే ఇప్పటి నుండే మంచి విలువలు కలిగి



ఉండాలని చదువు పట్ల ఆసక్తి కనబరచాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని కోరారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఆయన ప్రాథమిక పాఠశాలలు సోమన్ పల్లి సంఘంపల్లి హబ్సిపూర్ పాఠశాలలను



సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) అమలు తీరును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడాల రవీందర్ ఉపాధ్యాయులు కొక్కుల రాజేష్ బి. గంగాధర్ జె. గంగాధర్ తిరుమల పోచయ్య నాగలక్ష్మి పద్మజ కాళిదాస్ వెంకటేష్ ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

జరీనా బేగం వైద్య చికిత్సకు 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని 38వ వార్డుకు చెందిన జరీనా బేగం మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం స్థానిక కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా జరీనా బేగం వైద్య చికిత్స నిమిత్తం 2 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే నివాసంలో జరీనా బేగం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం విక్రయించే దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 4

కమీషనర్ సివిల్ సప్లైస్, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం పట్టణంలో వివిధ బియ్యం విక్రయించే దుకాణాల ను అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ డి ఎం (సివిల్ సప్లయ్), డి.టి ఎస్ డి . శంకర్ రావు (కొత్తగూడెం), జి . ప్రభాకర్ (మణుగూరు), జి . రాజులు (అశ్వారావుపేట) ఎం. రాజేశ్వ రరావు (భద్రాచలం) వారు తనిఖీలు నిర్వహించి ప్రతి దుకాణం యందు ధరల పట్టికను పెట్టి అట్టి పట్టికలో నిర్ణయించిన ధరల ప్రకారం వినియోగదారులకూ విక్రయించే విధముగా ఆదేశాలు జారీ చేయటం జరిగింది దీనిని అతిక్రమించిన యెడల నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం 6ఎ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించటం జరిగినది. ఆదే విధముగా వినియోగదారులు కూడా ఎవరైనా బియ్యం దుకాణాదారులు అధిక ధరలకు విక్రయించి నట్లు అయితే సివిల్ సప్లైస్ అధికారుల కు పిర్యాదు చేయ వలసినదిగా తెలియ జేయ నైనది జిల్లలోనీ మిగత రైస్ దుకాణదారులు అందరు కూడా ధరల పట్టికను ఏర్పాటు చేసి, ఆయా ధరల ప్రకారం విక్రయిం చవలసినదిగా ఆదేశించినారు.

భారీ వర్షాలతో పంట నష్టం.. రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

-పంట నష్టంపై వెంటనే సర్వే చేపట్టి పరిహారం అందించాలి

-దెబ్బతిన్న పూరిళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

-ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 4



దమ్మపేట: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపో యిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులను ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. భారీ వర్షాల ప్రభావంతో వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి, అరటి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడులు నీటిపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేస్తూ సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా పలు గ్రామాల్లో పూరిళ్లు దెబ్బతిన్నాయని, నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా దమ్మపేట మోడల్ కాలనీ వర్షపు నీటితో మునిగిపోయిందని, అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి కాలనీలో సహాయక చర్యలు చేపట్టి నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ బిల్లా యాదగిరి



వేలేరు, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

వేలేరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు రేషన్ దుకాణాలను గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు రేషన్ షాపుల ద్వారా 2,250 రేషన్ కార్డులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. బియ్యం తరుగు పేరుతో కార్డుదారులకు తక్కువ బియ్యం పంపిణీ చేయరాదని, రేషన్ షాపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీలర్లకు సూచించారు. ప్రతి రేషన్ కార్డుదారునికి పూర్తిస్థాయిలో బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తూనికలు, కొలతల్లో తేడాలు ఉన్నా, బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడినా సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ, వార్డు సభ్యులు లక్ష్మీనా రాయణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

దమ్మపేటలో తుఫాన్ ధాటికి దెబ్బతిన్న రైతులను, ప్రజలను తక్షణమే ఆదుకోవాలి

-బిఆర్ఎస్ మాజీమండల అధ్యక్షులు దొడ్డ రమేష్

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 4



దమ్మపేట: మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిఆర్ఎస్ పూర్వ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ డిమాండ్ చేశారు. దమ్మపేట మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల వరి, మొక్కజొన్న, అరటి, శెనగ తదితర పంటలు నీటమునిగి రైతులకు భారీగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్ట పరిహారాన్ని అంచనా వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పంట నష్టంతో పాటు గ్రామాల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ఇందిరమ్మ పథకం కింద నూతన ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగు, చెత్త పెరిగిపోవడం వల్ల వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని, తక్షణమే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. వరద నీరు చేరిన నివాస ప్రాంతాల్లో, వీధుల్లో వెంటనే సహాయక చర్యలు అందించాలని పేర్కొన్నారు. రోడ్లపై నీరు నిలిచిన చోట ప్రత్యామ్నాయ ప్రయాణ మార్గాలను ఏర్పాటు చేయాలని, అలాగే తెగిపోయిన చెరువులు, కుంటలు, దెబ్బతిన్న రహదారులకు వరద తగ్గిన వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జగిత్యాల జిల్లా కబడ్డీ కోచ్‌గా పీడీ . అజీమ్

కరీంనగర్ నవంబర్ 4 తెలంగాణ పత్రిక



జగిత్యాల జిల్లా కండ్లపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన ఫిజికల్ డైరెక్టర్ (పి డి) అజీమ్ ఈ నెల 5, 6 తేదీలలో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో జరగనున్న పి ఎం శ్రీ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అండర్-17 బాలుర మరియు బాలికల విభాగాల్లో జగిత్యాల జిల్లా జట్లకు కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి. సరితాదేవి, వైస్ ప్రిన్సిపల్ నగేష్ మరియు ఉపాధ్యాయ బృందం అజీమ్‌ను అభినందించి, పోటీల్లో జిల్లా జట్లు విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారులకు నా విజ్ఞప్తి : శివరాజ్

కరీంనగర్ జిల్లా నవంబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మనము అనుకున్నది సాధించాలంటే ఎన్నో అష్ట కష్టాలకు ఎదురొడ్డి ఈ సమాజ ఉద్యమంలో ఎన్నో కష్టాలు, అవమానాలు, ఇబ్బందులు ఎదురవుతాయి. అయినా అధైర్యపడొద్దు... ఆత్మహత్యలు చేసుకోవద్దు. ఎందుకంటే నీపై మీ కుటుంబం మీ భార్య పిల్లలు మీ తల్లిదండ్రులు ఆధారపడి ఉన్నందున దేన్నైనా ధైర్యంగా ఎదుర్కొని నిలబడి ఉండండి. మీ జీవితం మీ కుటుంబానికి,ఈ సమాజానికి ఎంతో విలువైనది. వ్యక్తిగత ఇబ్బందులను అధిగమిస్తూ ప్రజా, కార్మిక సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య మార్గంలో పోరాడుదాం. ప్రజల కోసం బతుకుదాం... ప్రజల హక్కుల కోసం పనిచేద్దాం. పోరాటమే మన మార్గం -- ప్రజాసేవే మన లక్ష్యం అని వివరించిన కుతాడి శివరాజ్ తెలంగాణ జనతా పార్టీ (TJP) రాష్ట్ర అధ్యక్షులు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

- అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆత్మకూరు,ఎ

నవంబర్0 4: (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు (ఎన్రో ల్మెంట్) కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రుల వివరాలను సేకరించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసేందుకు అవసరమైన ప్రక్రియను చేపట్టారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగి ంచుకోవాలంటే అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. పట్టభద్రులు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో పాటు అవసరమైన వివరాలను అందించి ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ ఉపాధ్యక్షుడు గంగినేని సతీష్, ఆత్మకూరు సొసైటీ డైరెక్టర్లు అలువాల రవి, మంతుర్తి రవి, కోల రమేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

శ్రీ శంభు దేవాలయ పునర్నిర్మాణానికి శ్రీకారం







-నూతన కమిటీ ఎన్నిక..ఏకగ్రీవ తీర్మానం

నంగునూరు, నవంబరు 4(తెలంగాణ పత్రిక):

గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా, భక్తుల కొంగుబంగారమై, కాలక్రమంలో ఆదరణ తగ్గి శిథిలావస్థకు చేరిన ఆ దేవాలయానికి తిరిగి పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో గ్రామస్తులు ఒక్కటయ్యారు. ఆలయ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్ర బాధ్యతగా స్వీకరించి, సమష్టి కృషితో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని శ్రీ శంభు దేవాలయ పునర్నిర్మాణ కమిటీని గ్రామస్తులు, భక్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలమాకుల గ్రామంలోని శ్రీ శంభు దేవాలయ ప్రాంగణంలో సర్పంచ్ పోతరబోయిన ఓజల్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు హాజరయ్యారు. ఆలయ ప్రస్తుత పరిస్థితి, పునర్నిర్మాణ ఆవశ్యకత, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వీకులు అందించిన ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అభిప్రాయపడ్డారు. ఆలయ ప్రాచీనత, నిర్మాణ ప్రత్యేకతలకు ప్రాధాన్యతనిస్తూ శిల్పశాస్త్ర నియమాల ప్రకారం పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను సమన్వయం చేయడం, దాతల సహకారం సమీకరించడం, పనులను పర్యవేక్షించడం, భక్తుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించేందుకు నూతన కమిటీని ఎన్నుకున్నారు.


శ్రీ శంభు దేవాలయ కమిటీ


గౌరవాధ్యక్షునిగా పోతర బోయిన ఓజల్ (సర్పంచ్) అధ్యక్షునిగా ఎల్లంకి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాగుల సారయ్య, దుంబాల శ్రీనివాస్, ఏటి పరమేశ్వర్,
బయ్యారం అశోక్, ప్రధాన కార్యదర్శిగా వరదోలు వేణు చక్రవర్తి, సహాయ కార్యదర్శులుగా గుడిపల్లి చంద్రయ్య,
నాంపల్లి శ్రీనివాస్,
ఆసర్ల రాజు, వల్లెపు సంపత్,
కోశాధికారిగా ఏల్పుల అయిలయ్య యాదవ్
కార్యవర్గ సభ్యులుగా
రేపాక రవీందర్ రెడ్డి,
ఏటి బుచ్చయ్య,
కీర్తి శ్రీకాంత్, పంగ లింగం,
కనకరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పాలమాకుల శ్రీ శంభు దేవాలయం కేవలం పూజలు నిర్వహించే ప్రదేశం మాత్రమే కాదని, గ్రామ ప్రజల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, భక్తివిశ్వాసాలతో ముడిపడిన పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రం అని పేర్కొన్నారు. పూర్వీకుల కాలం నుంచి శ్రీ శంభు లింగేశ్వర స్వామివారు స్వయంభూగా పూజలందుకుంటున్నారని తెలిపారు. తరతరాలుగా గ్రామ ప్రజలు స్వామివారిని ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారని చెప్పారు. కష్టకాలంలో స్వామివారిని స్మరించుకుంటూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారని పేర్కొన్నారు. ఇలాంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆలయం నిర్లక్ష్యానికి గురికాకుండా కాపాడుకోవడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. పూర్వీకులు అందించిన ఈ పవిత్ర వారసత్వాన్ని భావితరాలకు మరింత గొప్పగా అందించాలనే ఉద్దేశంతో పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఆలయ పునర్నిర్మాణంలో తొందరపాటు నిర్ణయాలకు తావులేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయ ప్రాచీన ఆనవాళ్లు, నిర్మాణ విశిష్టత, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడటానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. శిల్పశాస్త్ర నిపుణుల సూచనలు, సంప్రదాయ నిర్మాణ పద్ధతుల ఆధారంగా పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఆలయ ప్రాంగణ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాలను కూడా దశలవారీగా పరిశీలిస్తామని తెలిపారు. దాతలు అందించే విరాళాలను ఆలయ అభివృద్ధి కోసమే వినియోగిస్తామని, ప్రతి రూపాయి వివరాలను భక్తులకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శ్రీ శంభు దేవాలయ పునర్నిర్మాణం ఒక గ్రామానికి మాత్రమే సంబంధించిన కార్యక్రమం కాదని, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణకు సంబంధించిన మహత్తర కార్యమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. పాలమాకుల గ్రామస్తులతోపాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామవాసులు, పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, శివభక్తులు, ఆధ్యాత్మిక సంస్థలు, దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక స్థోమతను బట్టి విరాళాలు అందించాలని కోరారు. కేవలం ధన సహాయం మాత్రమే కాకుండా, శ్రమదానం, నిర్మాణ సామగ్రి, ఇతర అవసరమైన సహకారాన్ని కూడా అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి చిన్న సహాయం కూడా ఆలయ పునర్నిర్మాణంలో విలువైన భాగస్వామ్యమవుతుందని పేర్కొన్నారు. భావితరాలకు ఆధ్యాత్మిక వారసత్వం అందించడమే లక్ష్యం గ్రామంలోని యువత ఈ కార్యక్రమంలో చురుకుగా భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఆలయ పునర్నిర్మాణం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్వీకుల భక్తికి, గ్రామస్తుల ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా శ్రీ శంభు దేవాలయాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అందరి సహకారంతో పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పాలమాకుల గ్రామానికి ఆధ్యాత్మిక గుర్తింపును మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ పునర్నిర్మాణానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

గుడిసెలు లేని తెలంగాణే లక్ష్యం నిరుపేదలకు మొదటి ప్రాధాన్య

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ దరావత్ ప్రభాకర్ సునీత దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు చీరకానుక అందజేసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యతగా గుడిసెలు రేకుల షెడ్లలో నివసిస్తున్న నిరుపేదలకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. స్థానిక నాయకులు షేర్‌వాల్ టెక్నాలజీ సిమెంట్ బ్రిక్స్‌తో తక్కువ బడ్జెట్‌లో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. జగిత్యాల నియోజకవర్గంలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు అధికారులు తమ పరిధిలోని అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపికయ్యేలా సహకరించాలని కోరారు. సామాజిక న్యాయం దిశగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత రమేష్ ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి పీఏసీఎస్ చైర్మన్లు శేఖర్ రెడ్డి మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ నాయకులు కోల శ్రీనివాస్ సురేందర్ నాయక్ మోహన్ ప్రసాద్ ఉప సర్పంచ్ అల్లెపు నరసయ్య వీఎస్ఎస్ చైర్మన్ ప్రణయ్ బాపురావు మండల సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

-అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించండి

-ఎంపీడీఓ లతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమీక్షా

జగిత్యాల నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎంపీడీఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి వారికి త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని ఈ ప్రక్రియలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లు చిరంజీవి రమాదేవి నీరజ భీమేష్ ఎంపీఓ వాసవి పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా కందకం తీసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక నవంబర్ 04:

ఏఐఎఫ్ టి యు న్యూ ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు చంద్రంపేట చౌరస్తా నుండి మొదటి బైపాస్ ను కలిపే రోడ్డుకు అడ్డంగా కందకం తీసిన వ్యాపారి చేపూరి బుచ్చయ్య పై చర్యలు తీసుకోవాలని నిరసన తెలుపడం జరిగింది . ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటు వంటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ చంద్రంపేట చౌరస్తా నుంచి మొదటి బైపాస్ ను కలిపి రోడ్డు పనులకు మరియు చంద్రంపేట చౌరస్తా అభివృద్ధికి ఒక కోటి 80 లక్షల రూపాయలు మంజూరై సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు అధికారులు ఎలాంటి పనులు ప్రారంభించలేదు దీనివలన వంద ఫీట్ల రోడ్డును భూ ఆక్రమదారులు ఏదేచ్ఛగా భూమిని ఆక్రమిస్తూ ఉన్నారు చేపూరి బుచ్చ య్య లాంటి వ్యాపారి ఏకంగా రోడ్డుకు అడ్డంగా కందకమే తీసి ఉన్నారు ఈ కందకం వలన నడక దారిన వెళ్లే ప్రజలకు పశువులకు తీవ్ర ఇబ్బంది కలుగుతూ అతి ప్రమాదకరంగా ఈ కందకం ఉన్నది ఈ వ్యాపారి హెచ్ పి పెట్రోల్ పంపు పక్కన పంజాబ్ నేషనల్





బ్యాంక్ బిల్డింగును శాంతినగర్ రోడ్డుకు అడ్డంగా కట్టి అక్కడ కూడా ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తూ ఉన్నాడు ఈయన ప్రజలకు ఆటంకం కలిగించే పనులు ఎన్ని చేస్తున్న ప్రభుత్వ అధికారులు కానీ రాజకీయ నాయకులు గానీ అడ్డు చెప్పకుండా ఆయన విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి తమ కర్తవ్యాన్ని విస్మరిస్తూ ఉన్నారు . చేపూరి బుచ్చయ్య చేష్టలతో ఆ కందకములో ఎవరైనా పడి ప్రమాదం జరిగితే దానికి మున్సిపల్ అధికారులే పూర్తి బాధ్యత వహించాలి ఆ బుచ్చయ్య ఇంటి ముందు మున్సిపల్ కార్యాలయం ముందు బాధితులతో తీవ్ర ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తూ ఉన్నాం . మీరు చేపూరి బుచ్చయ్య తీసిన కందకాన్ని పూడ్చనట్టు అయితే మీరు తీసిన కొత్తచెరువు కాలువను మేము పూడ్చుతాం అని చెప్పి హెచ్చరిస్తున్నాం . కొత్తచెరువు నాలాకు భూములు ఇచ్చిన రైతులకు న్యాయం జరగాలంటే నాలా వెంబడి ప్రతిపాదిత రోడ్డును పూర్తి చేయాలి . లేనిపక్షంలో త్వరలో సుదీర్ఘ పోరాట షెడ్యూల్ ప్రకటిస్తాం తీవ్ర ఆందోళన చేస్తామని చెప్పి హెచ్చరిస్తున్నాం . ఇంకా ఈ కార్యక్రమంలో ఎర్రజెండా బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ మచ్చ అనసూయ, ఎర్రజెండా పవర్లూమ్ కార్మిక సంఘం కన్వీనర్ గుజ్జ దేవదాస్, కొండ శ్యామ్, ఆకన సత్తయ్య పంతం సుజాత, గడదాసు లతా, కొనవేని భారత ఇంకా తదితరులు పాల్గొని ఉన్నారు.

గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక)

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పుష్కరాల నాటికి అన్ని అభివృద్ధి, నిర్మాణ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బుధవారం బాసరలోని ఆలయ ఈవో కార్యాలయంలో పుష్కరాల ఏర్పాట్లు, సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పుష్కర ఘాట్ల మరమ్మతులు, నూతన ఘాట్ల నిర్మాణం, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, పిండ ప్రదాన ప్రాంతం, పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రం, భక్తుల పార్కింగ్, వీఐపీ





పార్కింగ్ తదితర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పుష్కరాలకు వచ్చే ప్రముఖుల వసతికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పుష్కరాల ఏర్పాట్లు, ఆలయ నిర్మాణ పనులను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి మండలం మున్సిపల్ పట్టణంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్







కల్వకుర్తి నవంబర్ 4 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గం దేవాలయ నిర్మాణానికి సహకారం కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో హనుమాన్ దేవాలయం ,శివాలయం చెన్నకేశవ స్వామి దేవాలయాల పునర్నిర్మాణంలో పైకప్పు (స్లాబ్) తన సొంత నిధులతో వేసే పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్

అదేవిధంగాజర్నలిస్టుని పరామర్శ

కల్వకుర్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన జర్నలిస్టు శేఖర్ ని పరామర్శించి ఈ విద్యా సంవత్సరం వారి ఇద్దరి పిల్లల పాఠశాల ఫీజుని కడతానని హామీ ఇచ్చిన ఉప్పల వెంకటేష్

పట్టబదుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమా పరిశీలన:

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా మహబూబ్నగర్ ,రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఉచిత ఓటర్ నమోదు కేంద్రంలో పరిశీలించి ఇంకా కూడా కల్వకుర్తి నియోజకవర్గం లోని పట్టభద్రులు ఓటర్లు ఎవరైనా నమోదు చేసుకొని వాళ్ళు ఉంటే నమోదు చేసుకోవాలని ఉప్పల వెంకటేష్ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఉప్పల వెంకటేష్ అన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో భూపాలపల్లి జిల్లా నాయకుల గళం

-హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, రక్షణ చట్టంపై ప్రస్తావన

-మీడియా అకాడమీ చైర్మన్ సానుకూల స్పందన..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 4

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మియాపూర్-చందానగర్ లో నిర్వహించిన రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు తమ గళాన్ని బలంగా వినిపించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ హాజరయ్యారు. టీయూ డబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రస్తావించిన ప్రధాన సమస్యలు:

హెల్త్ కార్డుల సమస్య: ప్రభుత్వం జర్నలిస్టులకు అందిస్తున్న హెల్త్ కార్డులు సక్రమంగా పనిచేయడం లేదని, దీంతో అనేక మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. హెల్త్ కార్డుల వ్యవస్థను వెంటనే సరిచేసి నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

ఇళ్ల స్థలాల కేటాయింపు:

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల రక్షణ చట్టం:

విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో, జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాల్సిన ఆవశ్యకతను ప్రస్తావించారు. జిల్లా నాయకులు లేవనెత్తిన అంశాలపై మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించా రు. హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల అంశాలపై ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన భద్రత కోసం టీయూడబ్ల్యూజే-ఐజేయూ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా నరసింహాచారి

-కార్యదర్శిగా టి. మహేశ్వర్ ఎన్నిక

-రెండోసారి అధ్యక్షుడిగా నరసింహాచారి విజయం



పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా నరసింహాచారి, కార్యదర్శిగా టి. మహేశ్వర్ ఎన్నికయ్యారు. మంగళవారం పెద్ద శంకరంపేటలో నిర్వహించిన సంఘం ఎన్నికల్లో ఈ ఫలితాలు వెలువడ్డాయి. అధ్యక్షుడిగా నరసింహాచారి రెండోసారి ఎన్నిక కావడం విశేషం.అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో నరసింహాచారి 80 ఓట్లు సాధించి విజయం సాధించారు. ఆయన ప్రత్యర్థికి 59 ఓట్లు వచ్చాయి. దీంతో 21 ఓట్ల మెజారిటీతో నరసింహాచారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో టి. మహేశ్వర్ 84 ఓట్లు సాధించి గెలుపొందారు. ఆయన ప్రత్యర్థికి 58 ఓట్లు రావడంతో 26 ఓట్ల మెజారిటీతో ప్రధాన మహేశ్వర్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన నరసింహాచారికి, నూతన కార్యదర్శి టి. మహేశ్వర్‌కు సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరసింహా చారి మాట్లాడుతూ స్వర్ణకార సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు..

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత



జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయించే అంశంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి చొరవ చూపిన ఎమ్మెల్యే సంజయ్ కి డాక్టర్ సునీత తన సమస్యను అర్థం చేసుకుని సానుకూలంగా స్పందించి సస్పెన్షన్ ఎత్తివేతకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా మెట్పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పట్టణానికి చెందిన లబ్ధిదారులకు 82,09,512/- ఎనభై రెండు లక్షల తొమ్మిది వేల ఐదు వందల పన్నెండు రూపాయల విలువగల 82 కళ్యాణ లక్ష్మీ షాదీముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.

అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక)



మాటేగాం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం భైంసా మండలం మాటేగాం గ్రామంలో కలెక్టర్ పర్యటించి, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇళ్లకు సంబంధించిన రికార్డులు, లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులను గుర్తించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం భైంసా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. స్థల విస్తీర్ణం, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, తదుపరి చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో నీరజ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రిఫరీగా పి.డి పవార్ విజయ ఎంపిక



జగిత్యాల, రూరల్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

సమగ్ర శిక్షా తెలంగాణ హైదరాబాద్ ఆధ్వర్యం లో నిర్వహించబడుతున్న 'పీఎం శ్రీ' రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పవార్ విజయ అఫీషియల్ రిఫరీగా ఎంపికయ్యారు. నవంబర్ 5, 6 తేదీలలో హైదరాబాద్‌లోని హిమాయత్ సాగర్ వద్ద గల ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో మ్యాచ్‌ల నిర్వహణ కోసం ఎంపిక చేసిన రిఫరీలలో పవార్ విజయ ఒకరిగా స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా మల్లన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ సర్పంచ్ పవార్ విజయను ప్రత్యేకంగా అభినందించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం నుండి ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాష్ట్ర స్థాయి పోటీలకు అఫీషియల్‌గా ఎంపిక కావడం మల్లన్నపేట గ్రామానికే కాకుండా మొత్తం మండల విద్యా శాఖకు గర్వకారణమని వారు కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరిన్నిన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈనెల 16 17 తేదీల్లో అస్మిత మహిళల సైక్లింగ్ జోనల్ లీగ్ పోటీలు

– జిల్లా సైక్లింగ్ సంఘ చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి.

కరీంనగర్ నవంబర్ 4 తెలంగాణ పత్రిక



హైదరాబాదులో ఈనెల 16 17 తేదీలలో అస్మిత ఖేలో ఇండియా మహిళల సైక్లింగ్ జోనల్ పోటీలను నిర్వహిస్తున్నారని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళల్లో సైక్లింగ్ క్రీడను ప్రోత్సహించడంతోపాటు యువతుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని లక్ష్యంతో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ సహకారంతో ఈ జోనల్ లీగ్ ట్రాక్ పోటీలను నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో జిల్లాలోని ఆసక్తిగల మహిళలు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సైక్లింగ్ వెలోడ్రంలో ఉమెన్ ఎలైట్ జూనియర్ బాలికలు సబ్ జూనియర్ బాలికలు మూడు విభాగాలలో పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. పోటీలలో పాల్గొనుటకు ఆసక్తి గల ఉమ్మడి జిల్లాలోని మహిళా క్రీడాకారులు మరిన్ని వివరాలకు అసోసియేషన్ కార్యదర్శి సురభి వేణుగోపాల్ ను 9032762247 నంబర్లో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సైకలింగ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి, బాధ్యులు వి జగదీశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో అభివృద్ధి పనుల పరిశీలన

ఇల్లంతకుంట నవంబర్ 4 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో బతుకమ్మ ఘాట్ సుందరీకరణ, చెక్ డ్యామ్ నిర్మాణం, దోబీ ఘాట్ వద్ద కల్వర్టు నిర్మాణ పనుల కోసం బుధవారం సర్పంచ్ ఎం. రాజు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఘాట్ పరిసరాలు, చెక్ డ్యామ్, కల్వర్టు నిర్మాణ స్థలాలను పరిశీలించి, రైతులకు, గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ దిలీప్, పంచాయతీరాజ్ ఏఈ రాజేష్, వార్డు సభ్యులు రాకం సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు వర్షంలోనూ కొనసాగించిన నిరసన

కరీంనగర్ జిల్లా నవంబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు కరీంనగర్లో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 23వ రోజుకు చేరింది ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు కరీంనగర్లో భారీ వర్షాన్ని లెక్కచేయకుండా వర్షంలోనే తమ యొక్క డిమాండ్లను గవర్నమెంట్ నెరవేర్చాలని ఉద్యోగులు సమ్మె శిబిరంలో తమ నిరసనను వ్యక్తం తెలియజేసినారు తమను ఇప్పటికైనా కనికరించి వెంటనే పర్మనెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలయ్యేలా చూడాలని ఈ హెచ్ ఎస్ కార్డు వర్తింపచేయాలని కోరారు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు పోరాటం ఆగదని జేఏసీ నేతలు తెలిపారు

పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్
-రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి 2,564 సీఎంఆర్ డెలివరీ పెండింగ్
-నవంబర్ 29, 2026 లోగా పెండింగ్ బియ్యం సరఫరా పూర్తి చేసేందుకు మిల్లుల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
-30 ఏసికేల కంటే తక్కువ పెండింగ్ ఉన్న 20 మిల్లులు రోజుకు కనీసం ఒక ఏసికే సరఫరా చేయాలి
-30 ఏసికే పైగా పెండింగ్ ఉన్న మిల్లులు రోజుకు 2 నుంచి 3 ఏసికే ల చొప్పున సరఫరా చేయాలి
-పెండింగ్ బియ్యం సరఫరాలో సమస్యలుంటే అధికారుల సహకారం తీసుకోవాలి
-నవంబర్ 30 నాటికి సరఫరా చేయని మిల్లులను డిఫాల్ట్ మిల్లులుగా పరిగణిస్తాం
-పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీపై రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) బియ్యం సరఫరాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా పెండింగ్‌లో ఉన్న అక్‌ల వివరాలు బియ్యం సరఫరా పురోగతి గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ:

రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ఇంకా 2,564 ఏసికే ల సీఎంఆర్ డెలివరీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. పెండింగ్ బియ్యం సరఫరాకు ప్రభుత్వం నవంబర్ 29, 2026 వరకు గడువు పొడిగించిందని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న 24 రోజుల వ్యవధిలో పెండింగ్ బియ్యం సరఫరా పూర్తి చేసేలా ప్రతి మిల్లు తమకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

మిల్లుల వారీగా రోజువారీ లక్ష్యాలు నిర్దేశించుకోవాలి:

30 ఏసికే ల కంటే తక్కువ పెండింగ్ ఉన్న 20 మిల్లుల్లో పెద్దగా సమస్యలు లేవని ఆయా మిల్లులు రోజుకు కనీసం ఒక ఏసికే చొప్పున బియ్యం సరఫరా చేసినా పెండింగ్ లక్ష్యాలను పూర్తి చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆయా మిల్లులు ఎలాంటి జాప్యం చేయకుండ రోజువారీ సరఫరా చేపట్టి పెండింగ్‌ను పూర్తిగా క్లియర్ చేసుకోవాలని సూచించారు. అదే విధంగా 30 ఏసికే లకు పైగా పెండింగ్ ఉన్న మిల్లులు రోజుకు కనీసం 2 నుంచి 3 ఏసికే చొప్పున బియ్యం సరఫరా చేసేందుకు ప్రయత్నించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆ స్థాయిలో సరఫరా చేయడం కొంత కష్టంగా ఉన్నప్పటికీ అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సరఫరా వేగాన్ని పెంచాలని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిల పరిష్కారానికి సహకారం డిచ్‌పల్లి పరిధిలోని 12 మిల్లులతో పాటు ఇతర మిల్లులకు పెండింగ్ బియ్యం సరఫరా సంబంధిత బకాయిల క్లియరెన్స్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మిల్లుల సమస్యలను పరిశీలించి పెండింగ్ బకాయిల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రతి రైస్ మిల్లర్ సీఎంఆర్ బియ్యం సరఫరాను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని గడువులోగా పెండింగ్ మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గడువు తర్వాత డిఫాల్ట్ మిల్లులుగా పరిగణన:

నిర్దేశించిన గడువును ప్రతి మిల్లర్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 29 2026లోగా పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరా పూర్తి చేయాలని, నవంబర్ 30 నాటికి కూడా బియ్యం సరఫరా చేయని మిల్లులను డిఫాల్ట్ మిల్లులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. గడువు పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని మిల్లర్లు తమ పెండింగ్ బియ్యం సరఫరా లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ డిఎస్పో జితేందర్ రెడ్డి డిఏం సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్ రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అధికారి సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర భవనాలకు నిధులేవి.. ప్రభుత్వానికి జాతీయ సంఘం వినతి





-ఉప్పల్ భగాయత్‌లో ఆత్మగౌరవ భవనం..
-అత్తాపూర్‌లో విద్యార్థుల వసతిగృహం నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రులకు వినతి

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, నవంబర్ 4:

స్థలాలు కేటాయించినా.. భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో వడ్డెర సామాజిక వర్గానికి ఎదురుచూపులు తప్పడం లేదు. హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో వడ్డెర ఆత్మగౌరవ భవనం, అత్తాపూర్‌లో వడ్డెర విద్యార్థుల వసతిగృహం, సంఘ భవన నిర్మాణాలను చేపట్టేందుకు తక్షణమే నిధులు విడుదల చేయాలని జాతీయ వడ్డెర సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉప్పల్ భగాయత్‌లో వడ్డెర ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా 2012లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రోశయ్య ప్రభుత్వ హయాంలో, అప్పటి ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల వెంకటేశ్ విజ్ఞప్తి మేరకు అత్తాపూర్‌లో వడ్డెర విద్యార్థుల వసతిగృహం, సంఘ భవన నిర్మాణాల కోసం 650 గజాల స్థలాన్ని కేటాయించినట్లు వివరించారు. అయితే స్థలాలు కేటాయించినప్పటికీ గత ప్రభుత్వాల హయాంలో పలుమార్లు విజ్ఞప్తులు చేసినా నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు కాలేదని పేర్కొన్నారు. దీంతో వడ్డెర సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి కల్పించాలనే లక్ష్యంతో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అత్తాపూర్‌లో తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఉచిత భోజనంతో పాటు విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ఉప్పల్ భగాయత్‌లో వడ్డెర ఆత్మగౌరవ భవన నిర్మాణానికి, అత్తాపూర్‌లో విద్యార్థుల వసతిగృహం, సంఘ భవన నిర్మాణాలకు అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రులను కోరినట్లు చెప్పారు. వడ్డెర విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక వర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భవనాల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్‌తో పాటు ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు గుంజ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు గోగుల రమేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ కోడగంటి కృష్ణ, గోగుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అవుట్ సోర్సింగ్ జాబ్స్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 04 నవంబర్



మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోమెదక్ జిల్లాలోని స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ మిషన్ వాత్సల్య లో భాగంగా పొరుగు సేవల పద్ధతిలోవివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సంక్షేమ శాఖలో స్పెషలైజేడ్ అడాప్షన్ ఏజెన్సీ మిషన్ వాత్సల్య లో భాగంగా పొరుగు సేవల ఉద్యోగుల దరఖాస్తులపై కలెక్టర్ ఖాళీల భర్తీకి అర్హులైన మహిళా/పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుతున్నామన్నారు.

పోస్టుల వివరాలు – అర్హతలు:

క్రమ సంఖ్యపోస్టు పేరుకావలసిన విద్యార్హతలు – అనుభవం తెలియజేశారు. మేనేజర్ / కో-ఆర్డినేటర్ సోషల్ వర్క్ / సోషియాలజీ / సైకాలజీ / చైల్డ్ డెవలప్‌మెంట్‌లో పీజీ లేదా డిగ్రీ. కనీసం 2 సంవత్సరాల అనుభవం. సోషల్ వర్కర్ సోషల్ వర్క్ / సైకాలజీ లేదా చైల్డ్ డెవలప్‌మెంట్‌లో డిగ్రీ. కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. డాక్టర్ (పార్టు టైము)వీడీడీ అర్హత కలిగి ఉండాలి (వారానికి నిర్దేశిత రోజులు సందర్శించాలి).నర్స్ ఇంటర్మీడియట్ మరియు ఎ ఎన్ ఎం / జి ఎన్ ఎం లేదా బి. ఎస్సి నర్సింగ్ పూర్తి చేసి ఉండాలి. ఆయా10వ తరగతి లేదా తత్సమాన అర్హత (చిన్నారులను చూసుకునే అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత) 6చౌకీదార్ / సెక్యూరిటీ గార్డ్ 10వ తరగతి ఉత్తీర్ణత / అనుభవం కలిగి ఉండాలి. ముఖ్యమైన నిబంధనలు ఉ దరఖాస్తు ప్రక్రియ: గురించి తెలియజేస్తూవయోపరిమితి అభ్యర్థుల వయస్సు నిబంధనల ప్రకారం 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలి (ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితి సడలింపు ఉంటుంది). ఎంపిక విధానం అభ్యర్థుల విద్యార్హత మార్కులు, అనుభవం మరియు ఇంటర్వ్యూ/మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ద్వారా ఉంటుందన్నారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతలు, వయస్సు, నివాస మరియు అనుభవ ధృవీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతో పాటు నిర్ణీత దరఖాస్తును 14-11-2026 వరకు పూర్తి చేసి నేరుగా మెదక్ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది లేదా అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అని అన్నారు.నోటిఫికేషన్ పూర్తి వివరాలు, అధికారిక దరఖాస్తు ఫారమ్ కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం మెదక్ నందు సంప్రదించగలరు అని కలెక్టర్ వివరించారు.

ఏల్ నీనో ఎఫెక్ట్ నేపథ్యంలో తాగునీటికి ముందస్తు కార్యాచరణ







-ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టాలి
-రాబోయే రోజుల్లో ప్రజలకు నీటి భద్రతను అందించాలి
-డిసెంబర్ తర్వాత సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం
-నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
-నీటి నిల్వలు, నీటి వనరుల లభ్యతను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలి
-హవేలీ ఘన్పూర్ మండలం సర్ధన గ్రామంలో చెక్ డ్యాం పరిశీలన
-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 04 నవంబర్

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉండటంతో మెదక్ జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలకు సిద్ధమవుతోంది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈ నేపథ్యంలో హవేళి ఘన్‌పూర్ మండలం సర్ధన గ్రామంలోని చెక్‌డ్యామ్‌ను మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, తాసిల్దార్ సింధు రేణుక , గ్రామ సర్పంచ్ వినోద,ఎలక్ట్రిసిటీ డి .ఈ రామేశ్వర స్వామి, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ కుమార్,ఇంట్రా డి ఈ నరేష్ గ్రామస్తులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ సిబ్బంది ప్రత్యామ్నాయ నీటి సరఫరాకై ఏర్పాటుచేసిన మ్యాప్ పరిశీలిస్తూ పలు కీలక సూచనలు చేశారు డిసెంబర్ తర్వాత సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమస్యను ముందుగానే అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాకు రూ.42 కోట్ల నిధులు మంజూరు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా సర్ధన చెక్‌డ్యామ్ వద్ద ప్రత్యేక గ్రిడ్ ఏర్పాటు చేసి, అక్కడి నుంచి సుమారు 3.5 కిలోమీటర్ల మేర జక్కన్నపేట గ్రామం వరకు పైప్‌లైన్ కనెక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా 33 గ్రామాలకు ప్రతిరోజూ ఒక్కొక్కరికి 55 లీటర్ల చొప్పున తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. అంతేకాకుండా సర్ధన డ్యామ్‌తో పాటు పొడ్చాన్‌పల్లి, కొత్తపల్లి, మిన్‌పూర్ చెక్‌డ్యామ్‌ల వద్ద కూడా గ్రిడ్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను అందుబాటులోకి తీసుకువస్తామన్నార.ఏల్ నీనో ఎఫెక్ట్ ఉన్న నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ నల్లాలను డమ్మీ చేయాలని, దీని వల్ల నేటి వృధాను రికట్టాలనిసూచించారు. సంబంధిత సర్పంచులు గ్రామాలలో గ్రామసభలలో తీర్మానించుకొని సింగిల్, త్రీఫేస్ మోటార్లు నిర్దిష్ట సమయంలోనే ఆన్ చేసి నీటి విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగతా సమయాలలో మోటార్ ఆఫ్ చేసి పెట్టుకోవాలన్నారు ఇందువల్ల బోర్లలో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరుగుతాయన్నారు. అంతేకాకుండా విద్యుత్ పొదుపుఅవుతుందన్నారు. గ్రామాలలో ఉన్న త్రీఫేస్ మోటార్ నుండి నీటిని .O.H.R ట్యాంక్ కి వినియోగించుకోవాలని త్రీఫేస్, సింగల్ ఫేస్ కరెంటు మరమ్మత్తులు గ్రామాలలో బోర్లు ఫ్లసింగ్ , డిపెన్ నింగ్ , హై రింగ్ సంబంధిత విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి లభ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం అంచనా వేస్తూ, దీర్ఘకాలిక సమస్యలు ఉన్న ఆవాసాల్లో సరఫరా అంతరాయాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఎల్‌నినో ప్రభావాన్నిఎదుర్కొనేందుకు మెదక్ జిల్లాలో చేపడుతున్న చర్యలు కేవలం తాత్కాలిక నీటి కొరతను అధిగమించేందుకు మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచేందుకు ఉపయోగపడనున్నాయి. అని వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పాపన్నపేట, నవంబర్ 04:(తెలంగాణ పత్రిక)

రక్తదానం చేసి మరికొందరికి ప్రాణం పోసి బ్రతికించి జీవితాలను ఇవ్వండి అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్ జి అన్నారు. అయోధ్య భవ్య రామ మందిరం నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కోఠారి బ్రదర్స్ ను కరసేవ కోసం ప్రాణాలర్పించిన కర సేవకులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనాల కోసం హుతాత్మ దివాస్ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే దధీచి మహర్షి దుస్తుల శిక్షణ కోసం తన యొక్క వెన్నుపూసను త్యాగం చేశారని ఆ మహానీయుడి స్మరిస్తూ నా దేశం నా ధర్మం నా రక్తం అనే భజరంగ్దళ్ సేవా విభాగం రక్తదానం చేశారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రిలో బుధవారం జిల్లా విహెచ్పి బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో నీలా శ్యామ్ జి మాట్లాడారు. మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ బ్లడ్ రికవరీ సెంటర్ నిర్వాహకులు కృష్ణ దాతల నుండి బ్లడ్ రికవరీ చేశారు. ప్రతిరోజు ఎన్నో యాక్సిడెంట్లు



జరిగే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి దాతల రక్తంతో క్షతగాత్రులను రక్షించుటకు రక్తం ఉపయోగపడుతుందని విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు ఏనుగుల ప్రతాప్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఒక్కొక్క రక్తదాన దాత నుండి ఒక్క యూనిట్ రక్తం మాత్రమే తీసుకున్నారు. ఒక యూనిట్ లో 350 మిల్లి లీటర్ల రక్తం ఉంటుందని కృష్ణ అన్నారు. స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం కు వచ్చి రక్తం ఇచ్చిన వారి రక్తమును మాత్రమే సేకరిస్తున్నామని ప్రతాప్ తెలిపారు. పూర్తి ఆరోగ్యంగా ఉండి, దీర్ఘకాలిక జబ్బులు లేని వారి నుండి మాత్రమే రక్తం సేకరిస్తున్నారు. అని మెదక్ జిల్లా విద్యార్థి బజరంగ్దళ్ ప్రముఖ్ బోలకృష్ణ తెలిపారు.



పాపన్నపేటలో రక్తదాన శిబిరం ఉదయం 11: 30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వెంకటేశ్వర ఆస్పత్రిలో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో విశ్వహిందూ పరిషత్ పాపన్నపేట మండల ఉపాధ్యక్షులు కర్రేల వెంకటేశం, పాపన్నపేట మండల గోరక్ష ప్రముఖ్ యూసుఫ్ పేట దుర్గాప్రసాద్, బేకరీ కుమార్, సంగెం మచ్చేందర్, గాలెం శివలింగం, జేజాల నవీన్ కుమార్, యూసుఫ్ పేట దుర్గాప్రసాద్, మంగలి సతీష్, పల్లె సాయి, జిన్న గోపాల్, కర్రెల వెంకటేశం, ఎండి ఆజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్లడ్ ఇచ్చిన వారికి సర్టిఫికెట్ అందజేశారు.

పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలి

-కరువు నేపథ్యంలో ప్రజలకు బియ్యం నిత్యవసర వస్తువులు అందజేయాలి
-200 రోజులు పని దినాలు రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలి
-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్

పాలకుర్తి నవంబర్04 (తెలంగాణ పత్రిక):

ఎల్ నినొ ప్రభావంతో తీవ్ర కరువు సంబంధించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ప్రతినెల 50 కేజీల బియ్యం 14 రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాపు ద్వారా పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పాలకుర్తి మండలం లోని మంచుప్పుల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండలాధ్యక్షులు కాకర్ల బాబు అధ్యక్షత వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ కరువు నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాలని బిబిజి గ్రామ్ జి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో 200 రోజులు పని దినాలు కల్పించి 800 రూపాయలు వేతనం ఇవ్వాలని అన్నారు, జాబు కార్డ్ లోని పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి ?12,000 ఇస్తామని హామీని అమలు చేయాలని, నిరుపేదలందరికీ గ్రామాలలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని. దేశవ్యాప్తంగా ఎల్ఇనో కరువు కమ్ముకుంటుందని తక్షణమే జనగామ జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి. కూలీలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, సీనియర్ మేట్లను గుర్తించి వారికి కనీస వేతనం నిర్ణయించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచాలని. ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ (నవంబర్ 6న) హైదరాబాద్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నా లో ఉపాధి కూలీలు సిబ్బంది పాల్గొని



జయప్రదం చేయాలని పిలుపునిచ్చారులి,లిరాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కొత్తగా జాబ్ కార్డులు ఇవ్వడం లేదని. జాబ్ కార్డులో కొత్త పేర్లను చేర్చడం లేదని. ఆన్లైన్ మాస్టర్ ఉదయం సాయంత్రం పనిచేసే దగ్గర రెండుసార్లు ఫోటోల పేరుతో కూలీలను వేధిస్తున్నారని, ఆన్లైన్ మాస్టర్ వేయాలంటే 4జి లేదా 5వ్ర ఫోన్ ఉంటేనే సాధ్యమవుతుందని, నెట్వర్క్ లేని దగ్గర పనిచేసిన కూడా ఫోటోలు అప్లోడ్ కావడం లేదని ఫలితంగా కూలీలకు వేతనాలు ఇస్తారని గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిట్యాల సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, జిల్లా కమిటీ సభ్యులు కాకర్ల పద్మ, కే (పెద్ద)బాబు, బి వెంకన్న, బి రేణుక, కే గౌతమి, వెన్నెల, మీ దయాకర్, డి సోమన్న, బి బిక్షం, పి యాదమ్మ, పి ఐలయ్య, మైసమ్మ, సోమలక్ష్మి, కే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై కల్లాలను ఏర్పాటు చేస్తే చర్యలు:సి.ఐ భరత్ సుమన్



పాలకుర్తి నవంబర్ 4(తెలంగాణ పత్రిక):

రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దని సిఐ భరత్ సుమన్ సూచించారు. మండల కేంద్రంలోని నాలుగు రోడ్లకు ఇరువైపులా వరి ధాన్యాన్ని రైతులు ఆరబోయవద్దని సూచించారు. గతంలో మండలంలో పలువురు మోటార్ సైకిల్ పై వెళుతుండగా అదుపుతప్పి ప్రమాదాలు జరిగి మృతిచెందిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబోయవద్దని, రైతులు వారి చెలుకల వద్ద కల్లాల ఏర్పాటు చేసుకొని అక్కడే ఆరబోయాలని సూచించారు. రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబోస్తే ఏమైనా ప్రమాదాలు జరిగితే ఆ రైతే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఇప్పటికైనా రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయవద్దని సూచించారు. ఒకవేళ రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నార్సింగిలో 552 కొత్త రేషన్ కార్డుల పంపిణీ


-అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేత



పాపన్నపేట, నవంబర్ 04: (తెలంగాణ పత్రిక)

నార్సింగి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 552 కొత్త రేషన్ కార్డులు మంజూరు కావడంతో ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఉపసర్పంచ్ నరేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేషన్ కార్డులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల భవిష్యత్తు కోసం ఓట్లు నమోదు చేసుకోండి
నల్ల చెరువు సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య



కల్వకుర్తి నవంబర్.4 తెలంగాణ పత్రిక

మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని మాడుగుల మండలం నల్లచెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు,డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొనేందుకు తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తమతో పాటు ఇతర అర్హులైన పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. మహబూబ్నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల నియోజక వర్గాలలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి పట్టభద్రుడు చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య బంధంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని నల్ల చెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

డయాలసిస్ చికిత్స అందక చనిపోయిన

-కిషన్ తిరుపతి మృతికి విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం లేదు.

-విద్యుత్ ఎస్ ఈ నారాయణ నాయక్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 04 నవంబర్



జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో ఈనెల రెండో తేదీన రాత్రి 9:30 గంటల సమయంలో చికిత్స కోసం వచ్చిన తిరుపతి కిషన్ మృతికి విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం లేదని మెదక్ విద్యుత్ ఎస్ ఈ నారాయణ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీన సాయంత్రం 6:30 గంటల సమయంలో గవర్నమెంట్ హాస్పిటల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా ఎఫ్ఓసి నెంబర్ కు సుమారు ఏడున్నర గంటల సమయంలో ఫోన్ కాల్ చేయడం జరిగింది. మా సిబ్బంది వెళ్లి పరీక్షించగా మీటర్ ఏలాంటి సమస్య లేకపోవడంతో పాటు డయాసిస్ కేంద్రానికి తప్ప మిగతా అన్ని భవనాలకు విద్యుత్ సరఫరా అయింది. డయాలసిస్ కేంద్రానికి వెళ్లే కేబుల్ ను మార్చుకోమని సంబంధిత జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కు మా సిబ్బంది తెలియజేయడం జరిగింది. అనంతరం వారు ప్రవేట్ ఎలక్ట్రిషన్ తో మరమ్మతులు చేయించుకునే సమయంలో ఆస్పత్రికి సంబంధించిన జనరేటర్ ను సైతం నిలిపివేసి పనులు చేపట్టారు. అదే సమయంలో అనగా సుమారు రాత్రి 9:30 గంటల సమయంలో మృతుడు తిరుపతి కిషన్ రోడ్డు ప్రమాదంలో గాయపడగ చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. అతనికి చికిత్స అందించడం కంటే మరమ్మత్తులకే ప్రాధాన్యం ఇచ్చిన ఆస్పత్రి అధికారులు, సిబ్బంది జనరేటర్ ను ఆన్ చేసి విద్యుత్ పునరుద్ధరించలేకపోయారు. ఫలితంగా సకాలంలో చికిత్స అందక అతడు మరణించడం జరిగింది. అంతేకానీ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఏ మాత్రం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

శివం గ్రేట్ స్లీప్ స్టోర్ ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో శివం గ్రేట్ స్లీప్ స్టోర్ ఫర్నిచర్ షాప్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యజమానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య పాక్స్ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు కౌన్సిలర్లు ప్రశాంత్ రావు దయల చంద్రకళ శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం మాజీ ఎంపీపీ మహేష్ మాజీ సర్పంచ్ నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోతుకుంట తండాకు బస్సు సౌకర్యం కల్పించాలి

-వినతిపత్రానికి స్పందించిన కోస్గి డిపో మేనేజర్..

రూట్ మ్యాప్ పరిశీలన



బొంరాస్ పేట్ (అక్టోబర్ 04) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

మండలంలోని లోతుకుంట తండా ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలనే విజ్ఞప్తికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేయగా, స్పందించిన కోస్గి డిపో మేనేజర్ బుధవారం లోతుకుంట తండాను సందర్శించి రూట్ మ్యాప్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తండాకు బస్సు రాకపోకలు సాగించేందుకు అనువైన రహదారి, మార్గంలోని పరిస్థితులు, బస్సు రాకపోకలకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. రూట్ మ్యాప్ వెరిఫికేషన్‌లో భాగంగా క్షేత్రస్థాయిలో వివరాలను తెలుసుకున్నారు. లోతుకుంట తండాకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు రవాణా పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బస్సు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేపట్టారు. ముఖ్యంగా తండా ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తే ప్రయాణ ఇబ్బందులు తగ్గుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపర్ల జగదీశ్వర్, రాజారాం రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు. అధికారులు రూట్ మ్యాప్‌ను పరిశీలించడంతో త్వరలోనే తండాకు బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.

అటవీ భూములను సంరక్షించాలి



-చెరువులు వెట్‌ల్యాండ్స్ సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-చెరువులు వెట్‌ల్యాండ్స్ అటవీ భూములు, వన్య ప్రాణుల సంరక్షణ, సిట్ నియామకంపై వివిధ శాఖల అధికారులతో

-జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ సమీక్ష

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 04:

అటవీ శాఖ అధికారులు అటవీ భూములను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.అటవీ భూములు, వన్యప్రాణుల సంరక్షణ, చెరువులు వెట్‌ల్యాండ్స్ సంరక్షణ, అభివృద్ధి, సిట్ నియామకం తదితర అంశాలపై అటవీ శాఖ, పోలీస్, రెవెన్యూ, నీటి పారుదల, మత్స్య, వ్యవసాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సిట్ నియామకం, అటవీ భూముల ఆక్రమణలపై చర్యలు, అటవీ భూములకు సంబంధించిన సమస్యలు, ఆక్రమణలు, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల రికార్డుల పరిశీలన, భూముల సరిహద్దుల గుర్తింపు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అటవీ భూములకు సంబంధించిన రికార్డులు, పట్టా భూములు, ప్రభుత్వ భూముల వివరాలను క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను గుర్తించాలని, ఫారెస్ట్, రెవెన్యూ భూముల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు సంయుక్తంగా భూముల సరిహద్దులను పరిశీలించడం, జాయింట్ సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అటవీ శాఖ భూములు, వన్యప్రాణులను అటవీ శాఖ అధికారులు సంరక్షించాలని సూచించారు. భూములు ఆక్రమించే వారిపై.. జంతువులను వేటాడే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ భూములను కబ్జా నుంచి కాపాడాలని, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అటవీ భూముల్లో మొక్కలు నాటాలని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు దోహదం

చెరువులు వెట్‌ల్యాండ్స్ నీరు నిల్వ ఉండే భూములు ప్రకృతి సమతుల్యతలో కీలకమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా వనరులు భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 157 వెట్ ల్యాండ్స్ గుర్తించామని వెల్లడించారు.ఆయా వెట్ ల్యాండ్స్ హద్దులు, పూర్తి విస్తీర్ణం, ఎఫ్ టీ ఎల్ ను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ, నీటి పారుదల ఇతర శాఖల సమన్వయంతో సర్వే, మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. దీంతో వలస, స్థానిక పక్షులు, జంతువులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తు లో చెరువులు కబ్జా నుంచి రక్షించవచ్చని స్పష్టం చేశారు. మొక్కల, చేపల పెంపకం, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

ముందస్తు సమాచారం ఇవ్వాలి అటవీ శాఖ భూముల్లో

మొక్కలు నాటే.ఇతర కార్యక్రమాల నిర్వహణపై తమకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఎస్పీ మహేష్ బి గితె తెలిపారు. అటవీ భూముల ఆక్రమణ ఇతర అంశాలపై అటవీ శాఖ తో కలిసి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, ఎఫ్ఆర్ఓలు నాగేశ్వర్ రావు, శీతల్, మున్సిపల్ కమిషనర్లు లోకేష్, ఖదీర్ పాషా ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి ప్రమిదల వెలుగుల్లో దీపావళి పండుగ శోభ!

-పోతంగల్‌లో సంప్రదాయ మట్టి దీపాలకు ప్రత్యేక ఆకర్షణ

-సరికొత్త డిజైన్లు.. కనువిందు చేసే ఆకృతులు

-మట్టి కళాకారులను ప్రోత్సహించండి.. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడండి అంటున్న కుమ్మరి రాజు

పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 04.





దీపావళి పండుగ వచ్చిందంటే చాలు.. ప్రతి ఇంటా దీపాల వెలుగులు, పిల్లల సందడి, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణం నెలకొంటుంది. ఇంటి ముంగిట అందమైన రంగవల్లులు, వాటి మధ్యలో వెలిగే మట్టి ప్రమిదలు దీపావళి పండుగకు మరింత ప్రత్యేకమైన అందాన్ని తీసుకొస్తాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యుత్ దీపాలు, వివిధ రకాల అలంకరణ వస్తువులు అందుబాటులోకి వచ్చినప్పటికీ సంప్రదాయ మట్టి దీపాలకు ఉన్న ఆదరణ మాత్రం ప్రత్యేకమే. ఈ నేపథ్యంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పోతంగల్‌కు చెందిన కుమ్మరి రాజు ప్రజలకు సరికొత్త డిజైన్లతో కూడిన వివిధ రకాల మట్టి దీపాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. సంప్రదాయ రూపాలతో పాటు ఆకట్టుకునే అందమైన ఆకృతుల్లో రూపొందించిన ప్రమిదలు వినియోగదారులను ఆకర్షించేలా ఉన్నాయి.

కొత్త కొత్త డిజైన్లతో ప్రత్యేక ఆకర్షణ

ఇంటి అలంకరణకు, పూజా కార్యక్రమాలకు, దీపావళి వేడుకలకు అనువుగా వివిధ రకాల మట్టి దీపాలను అందుబాటులో ఉంచారు. అందమైన ఆకృతులు, ఆకట్టుకునే డిజైన్లు, సంప్రదాయ కళాత్మకత కలగలిపిన ఈ ప్రమిదలు పండుగ ఇంటికి ప్రత్యేక శోభను తీసుకురానున్నాయి. ఇంటి గుమ్మం, వాకిలి, పూజా మందిరం, ఇంటి ప్రాంగణంలో ఎక్కడ ఏర్పాటు చేసినా మట్టి దీపాల వెలుగు ప్రత్యేకమైన పండుగ వాతావరణాన్ని కలిగిస్తుంది.

సంప్రదాయానికి ప్రతీక మట్టి ప్రమిదలు

మన పూర్వీకుల నుంచి కొనసాగుతున్న దీపావళి సంప్రదాయంలో మట్టి ప్రమిదలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. మట్టితో తయారుచేసిన దీపంలో నూనె పోసి, వత్తి వెలిగించడం మన సంస్కృతిలో భాగం. ఆధునిక అలంకరణల మధ్య కూడా మట్టి ప్రమిదల వెలుగు ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తు ంది. అందుకే ఈ దీపావళికి ప్రతి ఒక్కరూ సాధ్యమ్మె నంత వరకు మట్టి దీపాలను వినియోగించాలని సూచిస్తున్నారు.

కుమ్మరి కళాకారులకు అండగా నిలుద్దాం

మట్టి దీపాల తయారీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు.. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ కళ. ఎంతో శ్రమతో, నైపుణ్యంతో కుమ్మరి కళాకారులు మట్టి ప్రమిదలను తయారు చేస్తుంటారు. అయితే మారుతున్న పరిస్థితుల్లో సంప్రదాయ వృత్తులకు ఆదరణ పెరగాల్సిన అవసరం ఉంది. స్థానికంగా తయారైన మట్టి దీపాలను కొనుగోలు చేయడం ద్వారా కళాకారులకు ఆర్థికంగా చేయూత అందించడంతో పాటు మన సంప్రదాయ కళను భావితరాలకు అందించవచ్చు.


ప్రజలకు కుమ్మరి రాజు విజ్ఞప్తి

పోతంగల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ దీపావళికి తమ ఇళ్లను సంప్రదాయ మట్టి ప్రమిదలతో అలంకరించుకోవాలని, స్థానిక కళాకారులను ప్రోత్సహించాలని కుమ్మరి రాజు కోరుతున్నారు. అందమైన మట్టి దీపాలతో పండుగను ఆనందంగా జరుపుకోవడంతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరామారావు

తెలంగాణ పత్రిక ఓదెల నవంబర్ 04



ఓదెల: రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరామారావు సూచించారు. ఓదెల మండలంలో ఉప్పరపల్లి గోపరపల్లి. కొలనూరు హరిపురం తండా నామునాయనిపల్లి పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు పంటల మార్పిడిపై అవగాహన పెంచుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఆదాయం పెంచుకునే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మరియు సర్పంచుల పోరమ్ మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ నాయకులు గోపు నారాయణరెడ్డి ఆకుల మహేందర్ గుండేటి ఐలయ్య యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు .ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్





-450కు పైగా ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు
-పత్రాలు లేని 64 వాహనాలు స్వాధీనం
-నార్కోటిక్ డాగ్‌తో మాదకద్రవ్యాల కోసం తనిఖీలు..
-ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో పాత నేరస్థుల గుర్తింపు
-సాధారణ ప్రజలకు ఇబ్బంది కలిగించడం మా ఉద్దేశం కాదు
-అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 04 నవంబర్

నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా తూప్రాన్ పట్టణంలోని 2బీహెచ్‌కే కాలనీలో బుధవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించినట్లు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 105 మంది పోలీసు సిబ్బంది పాల్గొని 450కు పైగా ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు, మూడు త్రిచక్ర వాహనాలు కలిపి మొత్తం 64 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. తనిఖీల్లో భాగంగా నార్కోటిక్ డాగ్ జూబి సహాయంతో ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ఉనికిని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించారు. ఫింగర్‌ప్రింట్ డివైజ్ ద్వారా వ్యక్తుల వేలిముద్రలను పరిశీలించి గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. తూప్రాన్ పట్టణంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు నివసిస్తూ తమ తమ పనుల్లో నిమగ్నమై ఉంటారని తెలిపారు. అయితే కొంతమంది వ్యక్తుల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులను గుర్తించి అరికట్టడమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడానికి కాదని, వారి భద్రతకు భరోసా కల్పించడానికేనని పేర్కొన్నారు. కాలనీల్లో నివసించే వారి వివరాలు, పూర్వాపరాలను పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఇన్‌స్పెక్టర్ వెంకటరాజ్ గౌడ్, నర్సాపూర్ సీఐ రంగకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో పాటు సీసీఎస్, షీ టీమ్స్, డాగ్ స్క్వాడ్ బృందాలు పాల్గొన్నారు.

ఒకే రోజు రెండు పరీక్షలు.. నిరుద్యోగులకు శాపంగా మారిన పరీక్షల తేదీలు!

-నవంబర్ 29న నిర్వహించబోయే ఎస్ఐ ప్రిలిమ్స్ ను వాయిదా వేయండి
- వేముల మహేందర్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:
(తెలంగాణ పత్రిక) నవంబర్ 4

తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశం పై బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ విలేకరుల సమావేశంలో తన గళం వినిపించారు. నవంబర్ 29న నిర్వహించనున్న సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ప్రిలిమినరీ పరీక్షలను వాయిదా వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 29న తెలంగాణ ఎస్ఐ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని, అదే రోజున దేశవ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (ఏఐబీఈ) కూడా నిర్వహించనున్నారని తెలిపారు. ఏఐబీఈ అనేది న్యాయవిద్య (ఎల్ఎల్బీ) పూర్తి చేసిన ప్రతి విద్యార్థి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయడానికి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన అర్హత పరీక్ష అని, దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఈ పరీక్షకు హాజరవుతారని అన్నారు. మరోవైపు, తెలంగాణలో ఎస్ఐ ఉద్యోగం కోసం వేలాది మంది ఎల్ఎల్బీ పూర్తి చేసిన యువత కూడా దరఖాస్తు చేసుకున్నారని, న్యాయ విద్య నేపథ్యం ఉన్నవారికి పోలీసు శాఖలో ఎస్ఐ ఉద్యోగం పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండటంతో చాలామంది రెండు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇప్పుడు ఒకే రోజు రెండు పరీక్షలు రావడంతో అభ్యర్థులు ఏదో ఒక పరీక్షను వదులుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. "ఒకే రోజు రెండు కీలక పరీక్షలు నిర్వహించడం వల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఒక పరీక్ష కోసం సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన విద్యార్థులు, మరో పరీక్ష కోసం తమ భవిష్యత్తును పణంగా పెట్టాల్సి వస్తోంది. ఇది నిరుద్యోగుల పట్ల అన్యాయం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన అనేక మంది పేద విద్యార్థులు అప్పులు చేసి కోచింగ్ తీసుకుని పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వారి శ్రమ వృధా కాకూడదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్పీఆర్బీ) నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్ఐ ప్రిలిమ్స్ పరీక్షను వాయిదా వేయాలని, ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని పరిశీలించి పోలీస్ నియామక బోర్డుకు ఆదేశాలు ఇచ్చి పరీక్ష తేదీని మార్చాలని మహేందర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతమైన వాదనలు

-ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సాదుల ఆత్మారాములును సన్మానించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

సంగుూరు, నవంబరు 4(తెలంగాణ పత్రిక):

నేరాలకు పాల్పడిన నిందితులకు న్యాయస్థానాల్లో కఠిన శిక్షలు పడేలా సమర్థవంతమైన వాదనలు వినిపిస్తూ, బాధితులకు న్యాయం చేకూర్చడంలో విశేష ప్రతిభ కనబరిచిన ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సాదుల ఆత్మారాములును సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఘనంగా అభినందించి, సత్కరించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 16 వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారయ్యేలా సాదుల ఆత్మారాములు విశేష కృషి చేశారు. వీటిలో 13 కేసుల్లో నిందితులకు 20 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్షలు పడటం ఆయన న్యాయవాదనా ప్రతిభకు, వృత్తిపట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. కేసుల విచారణ సమయంలో నేరాలకు సంబంధించిన పక్కా ఆధారాలను న్యాయస్థానాల ముందు సమర్పించడంతోపాటు, నేరస్తులకు శిక్షలు పడేలా బలమైన వాదనలు వినిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా తీవ్ర నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా చేయడంలో చూపిన చొరవ, అంకితభావం ప్రశంసనీయమని పోలీస్ కమిషనర్ కొనియాడారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ.. నేరాలకు పాల్పడిన వారికి తగిన శిక్షలు పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లవుతుందని పేర్కొన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడంలో ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. న్యాయస్థానాల్లో పటిష్ఠమైన ఆధారాలతో సమర్థవంతంగా వాదనలు వినిపిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. సాదుల ఆత్మారాములు అందిస్తున్న సేవలు పోలీసు సిబ్బందితోపాటు న్యాయవాదుల విభాగానికి కూడా ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో బాధితులకు న్యాయం చేకూర్చేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సాదుల ఆత్మారాములుకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఘనంగా సత్కరించారు.



ఎల్‌నినో ప్రభావంపై రైతులకు ప్రత్యేక శిక్షణ

-పంటల సంరక్షణ, నీటి యాజమాన్యంపై శాస్త్రవేత్తలు, అధికారుల అవగాహన

ఆత్మకూరు: నవంబర్ 04, (తెలంగాణ పత్రిక)

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఉద్యాన, వ్యవసాయ పంటలపై కలిగే ప్రభావం, పంటల సంరక్షణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు ఆత్మకూరు మండలం ఆగ్రహంపహాడ్ గ్రామంలోని సమ్మక్క గద్దెల వద్ద ఈ కార్యక్రమం జరగనుంది. శాస్త్రవేత్తలు, ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, పంటల సంరక్షణ తదితర అంశాలపై రైతులకు సూచనలు అందించనున్నారు. ఆగ్రహంపహాడ్, చౌళ్లపల్లి, అక్కంపేట, పెద్దాపూర్ గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల రైతులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని పరకాల డివిజన్ ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ కోరారు.

భూపాలపల్లి నియోజకవర్గ రైతులకు డీబీఎం-38 ద్వారా సాగునీరు అందించాలి

-తక్షణమే స్పందించి నీటి విడుదలకు చర్యలు చేపట్టాలి..
-సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) నవంబర్ 4




జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని రైతులకు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) నుంచి డీబీఎం-38 కాలువ ద్వారా తక్షణమే సాగునీరు అందించాలని సీపీఐ ఎం ఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో రైతులు ఎంతో కష్టపడి వరి, పత్తి పంటలను సాగు చేశారని తెలిపారు. ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే కీలక దశలో ఉన్నాయని, ఈ సమయంలో సాగునీరు అందకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పెట్టుబడుల కోసం అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారని, చివరి దశలో నీరు అందక పంటలు నష్టపోతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత సాగునీటి శాఖ అధికారులతో మాట్లాడి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి డీబీఎం-38 కాలువ ద్వారా అవసరమైన సాగునీటిని విడుదల చేయించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలు ఎండిపోయిన తర్వాత స్పందించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, ఇప్పుడే నీరు అందిస్తేనే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆలస్యం చేయకుండా సాగునీటి సమస్యను పరిష్కరించాలని మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను కోరారు.

గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

-ఎమ్మెల్యేకు సర్పంచ్ వినతి

తెలంగాణ పత్రిక ఓదెల నవంబర్ 04



ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేసిన హరిపురం సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ హరిపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈరోజు హరిపురం గ్రామంలో సింగిల్ విండో మరియు ఐకేపీ కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ని కలిసి గ్రామంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాగులకుంట వద్ద బ్రిడ్జి నిర్మాణం, హరిపురం నుంచి దీటెల గ్రామానికి వెళ్లే మార్గంలో ఎస్సారెస్పీ .43 ఎల్, డి-83 కెనాళ్ల వద్ద రెండు బ్రిడ్జిల నిర్మాణం, సుల్తానాబాద్ నుంచి హరిపురం మీదుగా జమ్మికుంటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే హరిపురం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.20 లక్షలు, నూతన గ్రామపంచాయతీ మరియు మహిళా గ్రామ సమైక్య భవనానికి ప్రహరీ గోడ, ఫ్లోరింగ్, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు, పాత ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కల్వర్టు నిర్మాణంతో పాటు నల్లాల బావి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. యాదవ సంఘం భవనానికి సంబంధించిన మిగిలిన పనులు, ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.4 లక్షలు, గ్రామంలోని వివిధ వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, రవాణా, విద్య తదితర రంగాల్లో హరిపురం గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ వివరించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆయా పనులకు నిధులు మంజూరు చేసి సహకరించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్ యాదవ్, బేరం రాజయ్య, మాకోటి అనిత ఓదెలు, బొమ్మ ఐలయ్య, తుమ్మల సంధ్య, ఈద రాజకుమారి, తుమ్మల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి ,నవంబర్ 4,తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడ పట్టణంలోని 13వ, వార్డులోని వడ్రంగి సంఘం భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మార్వో రాజా నరేందర్ గౌడ్ తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్థానిక వార్డు కౌన్సిలర్ ఖాలేఖ్, కాంగ్రెస్ మైనారిటీ సెక్రెటరీ యండి. దావూద్ ఈకార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు ఖమర్ సుల్తానా గౌస్, జీపిఓలు హర్ష, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూంపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరం పై పోలీసుల దాడి

కామారెడ్డి, నవంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా, సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామ శివారులో అక్రమంగా జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ప్రత్యేకంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగదు -- రూ.13,390/- 2. సెల్‌ఫోన్లు -- 8 3. ద్విచక్ర వాహనాలు --6 స్వాధీనం చేసుకున్నారు. అక్రమ జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూదానికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని కుటుంబాలను రోడ్డున పడనియొద్దని. జూదం జీవితాన్ని చిన్నాభిన్నం చేసే వ్యవస్థ యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దుఅని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ సూచించారు. తమ పరిసరాల్లో ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

ఏఎన్ఎం కోర్సు ప్రవేశాలకు గడువు పొడిగింపు

- ప్రిన్సిపాల్ అనురాధా దేవి

-ఇంటర్మీడియట్ పూర్తి చేసి 17 ఏళ్ల నిండిన మహిళా అభ్యర్థులు అర్హులు

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం ప్రభుత్వ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ మహిళ ట్రైనింగ్ స్కూల్ లో 2026--27 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం ఏఎన్ఎం శిక్షణ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు నవంబర్ 10 వరకు ఇస్తున్నామని, అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్ పి. అనురాధ దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఏ గ్రూపు మహిళ అభ్యర్థులైనా, 17 సంవత్సరాలు నిండిన వారు ఈ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ www.chfw.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన అనంతరం డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని, అవసరమైన ధృవపత్రాల ప్రతులతో పాటు నవంబర్ 10లోగా ప్రభుత్వ మహిళా బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్‌కు లేదా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు పదవ తరగతి, ఇంటర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు, నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివినట్లు తెలిపే అధ్యయన, అవసరమైన నివాస ధృవీకరణ పత్రం జత చేయాలని అన్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నవంబర్ 15 నాటికి పూర్తి చేసిన అనంతరం, తరగతులు నవంబర్ 16 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 8919393686, 8374706381 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపారు.

కేసుల దర్యాప్తును వేగవంతం చెసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



జగిత్యాల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు నేరాల దర్యాప్తు పురోగతి ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో భాగంగా ఎస్పీ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల నమోదు దర్యాప్తు పురోగతి పెండింగ్ కేసుల వివరాలు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. ప్రతి కేసులో దర్యాప్తును నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డులు కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమని స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థ అమలు రాత్రి గస్తీ నేరాల నియంత్రణ చర్యలు తదితర అంశాలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. రౌడీషీటర్లు పాత నేరస్తులు నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని నేరాలు పునరావృతం కాకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణ విక్రయాలు వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని గంజాయి డ్రగ్స్ నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు విద్యాసంస్థలు వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆన్‌లైన్ మోసాలు ఓటీపీ కేవైసీ ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ప్రమాదకర డ్రైవింగ్ మైనర్ల వాహనాల వినియోగం మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఎస్పి వెంట మెట్ పల్లి సి.ఐ సురేష్ బాబు ఎస్ఐ అనిల్ సిబ్బంది ఉన్నారు.

చిన్ని కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

-ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 4



భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అవార్డుల జారీ, భూముల మ్యుటేషన్లు, ప్రతిపాదనలు, టైటిల్ వివాదాలు, ప్రభుత్వ భూములు తదితర అంశాలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా భూసేకరణ స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా పరిష్కరించాల్సిన అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి వివరాలు, అవార్డు స్థితి, మ్యుటేషన్, భూమి యాజమాన్య హక్కులు, భూసేకరణ ప్రతిపాదనలపై స్పష్టత ఉండాలని అధికారులకు సూచించారు. పెండింగ్ భూములకు సంబంధించి స్పష్టమైన నివేదిక రూపొందించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి భూముల సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ నుంచి రావాల్సిన మ్యుటేషన్ ప్రతిపాదనలను వెంటనే పంపించాలని తెలిపారు. భూసేకరణలో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రాజెక్టు పనుల పురోగతికి అవసరమైన భూముల సేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులతో పాటు కాటారం డివిజన్ మండలాల తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు!

-నాలుగు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పాలమాకుల సహకార సంఘం అధ్యక్షుడు ఎల్లంకి మహిపాల్‌రెడ్డి

నంగునూరు, నవంబరు 4 (తెలంగాణ పత్రిక):





రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేపడుతున్నామని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎల్లంకి మహిపాల్‌రెడ్డి తెలిపారు. గౌరవ మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు బుధవారం బద్దిపడగ, దర్గాపల్లి, జే.పీ.తండా, అప్పలాయచెరువు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లంకి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా వరి ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పారబట్టి కొనుగోలుకు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ధాన్యంలో తేమ శాతం తగ్గించి, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన మిల్లుల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. మిల్లుల కేటాయింపు జరిగిన వెంటనే కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, తొందరపడి దళారులకు లేదా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందేలా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకార సంఘం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు మంద లక్ష్మి రాజు, పెంబర్ల శైలజ రమేష్, మాలోత్ రజిత రమేష్, ఉపసర్పంచులు రేపాక లలిత రాజేందర్, అందె రవి, పిట్టల భవిత అశోక్, గ్రామ పంచాయతీ అధికారి రమేష్, కార్యదర్శులు రజిత, ఆంజనేయులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సంచాలకులు చంద్ర మౌళి, జూమ్లాల్, నర్సింలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు జీవన్, శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి రాజేందర్, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

బీబీపేట వ్యవసాయ సహకార సంఘానికి స్థలాన్ని కేటాయించిన యాడారం గ్రామ ప్రజలు

కామారెడ్డి, నవంబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబీబీపేట మండలం యాడారం గ్రామంలో కోనాపూర్ శివారులో గల 822 సర్వే నంబర్లోని 7ఎకరాల 12 గుంటలను యాడారం గ్రామస్తులు గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా బీబీపేట ప్రాథమిక సహకార సంఘానికి అందించారు యాడారం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రభుత్వ స్థలాన్ని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సుతారి రమేశ్ కి రైస్ మిల్లు గోదాం నిర్మించడానికి గ్రామం తరపున ఇస్తున్నామని తెలిపారు ఇందుకు సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు వ్యవసాయ సహకార సంఘంచైర్మన్ సుతారి రమేశ్ మాట్లాడుతూ అడగగానే స్థలాన్ని కేటాయించిన యాడారం గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలకు మండల రైతుల పక్షాన , మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేసారు ఇట్టి కార్యక్రమంలో బిబిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు పార్వగౌడ్, గోపాలరావు, మాజీ వైర్మెన్ ఇంద్రసేనారెడ్డి , బిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు ,బీబీపేట ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమగౌడ్ సాయినాథ్ యాదారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

-గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 4, (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా,షాద్‌నగర్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై, నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారుల కుటుంబాలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ, సొంతింటి కల ప్రతి పేద కుటుంబానికి ఎంతో విలువైనదని, ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత సొంత ఇంటిలోకి అడుగుపెట్టడం వారి జీవితాల్లో మరపురాని ఘట్టమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరడం సంతోషకరమన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ దిలీప్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, చందులాల్, మాధవులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, గడ్డమీది రమేష్, శేఖర్ గౌడ్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కాశీం, విజయ్ రెడ్డి, జానీ, రవి, శ్రీకాంత్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలోచెత్తలో కూర్చుని కౌన్సిలర్ నిరసన

కామారెడ్డి, నవంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత పట్టణ ప్రాంతంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ అధికారులు చెత్త డంపింగ్ యార్డుగా మారుస్తున్నారని 46, 47 వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న, లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా కౌన్సిలర్ లక్ష్మీనారాయణ చెత్తలో కూర్చుని నిరసన తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు రాత్రి వేళల్లో రోడ్లు శుభ్రం చేసి ఉదయం హాజరు వేసుకునేవారని తెలిపారు. అయితే



ఈమధ్య మున్సిపల్ కమిషనర్ ఆ పద్ధతిని తొలగించి షిఫ్ట్ చేంజ్ చేయడంతో ఉదయం 11 గంటల వరకు కూడా రోడ్లు శుభ్రం కావడం లేదన్నారు. కమిషనర్ అతి ఉత్సాహం, నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాత పట్టణ పరిసరాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిత్యం చెత్త సరిగ్గా సేకరించకపోవడంతో వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలు తీవ్ర దుర్గంధంతో అదనపు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పాత పట్టణం, సుభాష్ రోడ్, ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ సర్పంచుల సంఘీభావం

-ధర్నాకు మద్దతు.. ఉద్యోగుల హక్కుల సాధనకు అండగా ఉంటాం: సర్పంచ్ పొట్టవత్తిని సతీష్.

జగిత్యాల, తెలంగాణ పత్రిక,నవంబర్ 3.

జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయ ఆరోగ్య పథకం ఉద్యోగులు నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి సూచన మేరకు బీఆర్ఎస్ సర్పంచుల పక్షాన పలువురు సర్పంచులు ధర్నాలో పాల్గొని ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పోరాటానికి అండగా నిలుస్తూ రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆరోగ్య పథకం ఉద్యోగులు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు, పేద ప్రజలకు



నిరంతరం వైద్య సేవలు అందిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు చేరవేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. మహిళా ఉద్యోగులు ప్రసూతి సెలవుల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఆరోగ్య పథకం ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన సవరణలు, వార్షిక వేతన పెంపుదల కల్పించాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా వంటి భద్రతా ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు ప్రభుత్వానికి భారం కాదని, ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను మానవతా దృక్పథంతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని సతీష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కన్నాపూర్, వెల్దుర్తి, ధారూర్, తిప్పనపేట, సోమనపల్లి, నర్సింగాపూర్, హస్నాబాద్, లక్ష్మీపూర్, కండ్లపల్లి, కోనాపూర్, కుమ్మరిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు పాల్గొని ఆరోగ్య పథకం ఉద్యోగుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

దళిత క్రైస్తవ మహిళపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

-ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి తక్షణ విచారణ చేపట్టాలి

-బాధితులకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుంది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని అల్మాస్‌గూడలో దళిత క్రైస్తవ మహిళపై జరిగిన దాడిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై బాధితులకు సంఘీభావం తెలిపేందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు అల్మాస్‌గూడలో క్రైస్తవులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ మాట్లాడుతూ, దాడికి పాల్పడిన నిందితులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడంతో పాటు కేసును త్వరితగతిన విచారించి నిందితులకు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బచ్చిగళ్ల నితిన్ కిషోర్,



జిల్లా కార్యవర్గ సభ్యురాలు కంబాలపల్లి శాంత, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేతావత్ బహుగుణ నాయక్, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి పచ్చ అనిత, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షుడు గుండె శ్రీనివాస్, మహేశ్వరం అసెంబ్లీ కార్యదర్శి కిరణ్ కుమార్, నాయకులు జగన్, జడ్సన్ తదితరులు పాల్గొన్నారు.

జటా శంకర ఆలయాన్ని సందర్శించిన శిశు విద్యార్థులు

ముధోల్:నవంబర్04(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని అతి పురాతన జటా శంకర ఆలయాన్ని శ్రీ సరస్వతి శిక్ష మందిర్ ఏడవ తరగతి విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటనలో భాగంగా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్రంలోని ఆలయ వాస్తుశిల్పం పాఠ్యాంశంలో భాగంగా ముధోల్‌లోని 7వ తరగతి విద్యార్థులు ఆలయ నిర్మాణ శైలిని, ప్రాచీన విగ్రహాలను ఆసక్తిగా పరిశీలించారు.ఆలయ ప్రత్యేకతలు, ప్రాచీన విగ్రహా ల చారిత్రక ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.



పాఠ్యాంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా వి ద్యార్థులకు ఆలయ వాస్తుశిల్పంపై అవగాహన కల్పించారు. అనంతరం సహా పంక్తి

భోజనాలు చేశారు.పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు దేవేందర్ చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

వీబీజీ- రాంజీ పథకంపై మెట్లకు శిక్షణ కార్యక్రమం



ముధోల్: 04నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం వీబీజీ – రాంజీ పథకం పై మెట్ల కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో శిరీష మాట్లాడుతూ ప్రతి మెట్లు 30 – 40 మంది కూలీలకు నియమించినట్లు తెలిపారు.ఉపాధి పనులపై అవగాహన కల్పించారు. కొలతల ప్రకారం పనులను చేయాలన్నారు. కూలీ ల హాజరు నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ప్రతిరోజు మస్టర్ రోల్ ను సక్రమంగా ఉండాలన్నారు. ఏలాంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా పనులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ విద్యార్థులపై విధించిన సస్పెండ్ వే టు పై సమగ్ర విచారణ జరిపించాలి

-ఏ ఐ ఎఫ్ డి ఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జబ్బర్

కామారెడ్డి, నవంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీలో సీనియర్ మెడికల్ కాలేజీ విద్యార్థులు జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ చేశారనీ 14 మందిపై సస్పెండ్ వేటు వేయడం అలాగే అక్కడ ఉన్నటువంటి అని కోణాల్లో దర్యాప్తు చేసి విద్యార్థుల భవిష్యత్తు దోస్తులు దృష్టిలో పెట్టుకొని అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయకుండా విద్యార్థులపై వేటివేయడం అలాగే విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అధికారులు పూర్తి విచారణ చేపట్టిన తర్వాత చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య కేంద్రం సభ్యులు జబ్బర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన కళాశాలను సందర్శించిన అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు అధికారులు సమగ్ర విచారణ జరిపి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్ నాయకులు రమేష్ మధు తదితరులు ఉన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఆవుల శ్రీనివాస్

కరీంనగర్ నవంబర్ 4 తెలంగాణ పత్రిక



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా జిల్లాకు చెందిన ఆవుల శ్రీనివాస్ పటేల్ నియమితులయ్యారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల సంక్షేమం, ఐక్యత కై పాటుపడాలని, రాష్ట్ర సంఘ నియమ నిబంధనలను పాటించాలని పేర్కొంటూ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఉత్తర్వులను జారీ చేశారు. సమాజంలో బహుజన కులాలతో సఖ్యతగా ఉంటూ కాపు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఈ ఉత్తర్వులు పేర్కొన్నారు. మంగళవారం 3 -11 - 2026 నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపారు.

నూతన గ్రామపంచాయతీలో తాగునీటి సౌకర్యం కోసం బోరువెల్ ఏర్పాటు

తెలంగాణ పత్రిక ఓదెల నవంబర్ 04



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ నూతల గ్రామపంచాయతీ ఆవరణంలో నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామపం చాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, సిబ్బందికి నీటి ఇబ్బందు లు కలగకుండా ఉండాలనే ఉద్దేశం తో బోరువెల్ వేయించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో నీటి వసతి కల్పించడంతో ప్రజలకు, కార్యాలయ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

కామారెడ్డి జిల్లాలో కలకలం రేపిన మెడికల్ కాలేజ్ ర్యాగింగ్



కామారెడ్డి, నవంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం సృష్టిస్తుంది. జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారని జూనియర్ విద్యార్థులు నేషనల్ మెడికల్ కమిషన్కు ఆన్లైన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదుతో అధికారులు విచారణ చేపట్టారు. మెడికల్ కళాశాలలో చదువుతున్న సీనియర్ విద్యార్థులు 14 మంది జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసినట్లు గుర్తించారు. వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. నలుగురు విద్యార్థులను ఆరు నెలల పాటు సస్పెన్షన్ చేశారు. పదిమంది విద్యార్థులను నాలుగు నెలల పాటు సస్పెన్షన్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడడం కలకలం సృష్టిస్తుంది. ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో 14 మంది విద్యార్థులు ర్యాగింగ్ చేయడం కలకలం సృష్టిస్తుంది. జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడ్డారని బాధితులు నేషనల్ మెడికల్ కమిషన్కు ఆన్లైన్లో ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందించి విచారణ చేపట్టారు. ర్యాగింగ్ కు పాల్పడిన 14 మంది విద్యార్థులను గుర్తించారు.

నవంబర్ 6న అగ్రిగోల్డ్ ఏజెంట్లు కస్టమర్ల సమావేశం



కరీంనగర్ జిల్లా నవంబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈనెల 6న కరీంనగర్లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్లో అగ్రిగోల్డ్ ఏజెంట్ల మరియు కస్టమర్ల సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు ఈ సమావేశం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు సిఐడి వెరిఫికేషన్ కేంద్రం ఏర్పాటు నూతన జిల్లా కమిటీ ఎన్నికపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షురాలు పస్య పద్మ హాజరవుతారని తెలిపారు కావున ఏజెంట్లు కస్టమర్లు అధిక సంఖ్యలో పాల్గొనమని కోరారు.

కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ కుటుంబానికి చాడా వెంకటరెడ్డి పరామర్శ



తెలంగాణ పత్రిక ఓదెల నవంబర్ 04

ఓదెల: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను సీపీఐ రాష్ట్ర నాయకులు , మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పరామర్శించారు. రమేష్ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోఘనంగా జరిగినజిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

కామారెడ్డి , నవంబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు--2026లో భాగంగా జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ చందన్ నాయక్ , మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్పర్సన్ శ్రీమతి కాసర్ల గోదావరి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత మరియు కళా నైపుణ్యాలను వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత ఇలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని స్వామి వివేకానందుని ఆశయాలు, సందేశాలను భావితరాలకు అందించాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా జానపద బృంద గానం, జానపద బృంద నృత్యం, నాటిక, చిత్రలేఖనం మరియు కవితా రచన తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన విజేతలు రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న యువజన సాంస్కృతిక పోటీలలో కామారెడ్డి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి శ్రీ రంగ వెంకటేశ్వర్ గౌడ్ , యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ శ్రీ పి. వెంకట్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీ మనోహర్ గారు, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కె విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి అధ్యక్షులు శ్రీ నోముల మధుసూదన్ రెడ్డి , జనరల్ సెక్రటరీ శ్రీ బాణాల భాస్కర్ రెడ్డి , వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, న్యాయ నిర్ణేతలు శ్రీ రెడ్డి రాజయ్య, శ్రీమతి బొంపల్లి భవాని, శ్రీమతి మణిదీపిక, శ్రీనివాస్ యాదవ్, శ్రీమతి బి. రేణుక, శ్రీమతి డి. సంధ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ముఖ్య అతిథులు, న్యాయ నిర్ణేతలు, ఉపాధ్యాయులు, కళాశాలల ప్రతినిధులు మరియు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మాతృ మరణాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

-ప్రతి గర్భిణీకి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డిజిల్లాలో మాతృ మరణాలను గణనీయంగా తగ్గించేందుకు వైద్య, ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి నాణ్యమైన వైద్య సేవలు అందించి, సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్ష సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇటీవల నమోదైన మాతృ మరణాల వివరాలు, వాటికి దారితీసిన వైద్యపరమైన, సామాజిక, వ్యవస్థాపరమైన కారణాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రతి ఘటనలో చోటుచేసుకున్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గర్భిణీని గర్భధారణ ప్రారంభ దశలోనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదు చేయాలని, నిర్ణీత సమయంలో గర్భిణీ పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. తీవ్రమైన రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు ఉన్న గర్భిణీలను అధిక ప్రమాద గర్భిణీలుగా గుర్తించి, ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందించాలని ఆదేశించారు. ప్రసవాలు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లోనే జరిగేలా గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, ఇంటి ప్రసవాలను పూర్తిగా నివారించాలని స్పష్టం చేశారు. గర్భిణీలలో ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే 108, 102 వాహనాల ద్వారా ఆలస్యం చేయకుండా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని, రోగి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని ముందుగానే సంబంధిత ఆసుపత్రికి చేరవేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర ప్రసూతి సేవలు, శస్త్రచికిత్స సదుపాయాలు, అవసరమైన రక్త నిల్వలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గర్భిణీ ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మాతృ మరణాల సమీక్షలో గుర్తించిన లోపాలను నిర్దిష్ట గడువులోగా సరిదిద్దాలని, సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఆరోగ్య సేవల అమలుపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారి డాక్టర్ వి.ఎం., ఫోగ్సీ ప్రతినిధి డాక్టర్ కె. నరేందర్ రెడ్డి, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ విజయకృష్ణ, డాక్టర్ రామిరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ డి. రవీందర్ గౌడ్, శిశు వైద్య విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ పి. శిరీష, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ అయ్యప్ప, ఆలయంలో స్వాములకు నవంబర్ 11నుండి మహా అన్నప్రసాద వితరణ

-బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నవంబర్ 11నుంచి అయ్యప్ప, భవాని, శివ స్వాములకు ఉచిత అన్న ప్రసాద వితరణ

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 4:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం అనవాయితీగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నవంబర్ 11 నుండి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్ లు ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని నవంబర్ 11వ తేదీ బుధవారం నుంచి మిర్యాలగూడ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివమాలలు ధరించి దీక్షలో ఉన్న భక్తులకు ప్రతి రోజూ ఉచితంగా అన్నప్రసాదం అందించనున్నట్లు తెలిపారు. దైవభక్తితో దీక్ష చేపట్టిన స్వాములకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతపై వ్యాచరచన పోటీలు

- తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి

ఖమ్మం ప్రతిని నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

తల్లాడ మండల పరిధిలోని అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల విద్యార్థిని, విద్యార్థులకు ఎలక్ట్రోల్ లిటరసీ క్లబ్ లో భాగంగా 6వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఓటు హక్కు ప్రాధాన్యతపై వ్యాచారచన పోటీలు నిర్వహించనునట్టు తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ప్రతి పాఠశాల, కళాశాల నుండి ప్రతిభ కనపరించిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి, వచ్చిన మార్కులను అదే రోజు సాయంత్రం తాసిల్దార్ కార్యాలయానికి పంపించగలరని, విద్యాలయాల అధ్యాపకులకు సూచించారు. వ్యాసరచన అంశం: ఓటు హక్కు ప్రాధాన్యత, పాఠశాల స్థాయిలో 500 నుండీ 800 పదాలు, కళాశాల స్థాయిలో 800 నుండి 1200 పదాల వ్యాసం పూర్తి చేయాలని అన్నారు. వీటితో పాటు 50 మార్కులకు బహులైచ్ఛిక ప్రశ్న పత్రం ఇవ్వబడుతుంది. ప్రశ్నపత్రం పిడి ఎఫ్ రుపంలో అందించబడుతుందని పేర్కొన్నారు.

ఎల్‌నినో పరిస్థితుల్లో ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంట

-జిల్లా ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి

కామారెడ్డి, నవంబర్ 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్‌పేట్ గ్రామానికి చెందిన రైతు ప్రవీణ్ రావు ఆయిల్ పామ్ తోటను సందర్శించి, ఆయిల్ పామ్ సాగు విధానం, పంట దిగుబడి, ఆదాయం మరియు ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు ప్రవీణ్ రావు మాట్లాడుతూ, తాను గత నాలుగు సంవత్సరాలుగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నానని, ప్రస్తుతం పంట దిగుబడి ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 10 సార్లు గెలల కోత (కట్టింగ్) చేపట్టి, సుమారు 10 టన్నుల ఆయిల్ పామ్ గెలలను దిగుబడిగా పొందినట్లు వెల్లడించారు. దీని ద్వారా ఇప్పటివరకు సుమారు రూ. 2,50,000 ఆదాయం లభించిందని, తక్కువ సమయంలోనే మంచి ఆదాయం రావడంతో తాను ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. ఆయిల్ పామ్ పంట దీర్ఘకాలికంగా రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే పంట అని తన అనుభవాన్ని ఇతర రైతులతో పంచుకున్నారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఎల్‌నినో ప్రభావం నీటి లభ్యతలో ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల మార్పిడిపై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగును ఒక ప్రత్యామ్నాయ వాణిజ్య పంటగా పరిశీలించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను కూడా ప్రభుత్వ రాయితీపై అందించడం జరుగుతుందని, కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ముందుకు రావాలని రైతు ప్రవీణ్ రావు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు పలు రకాల రాయితీలు , ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఒక ఎకరానికి సంవత్సరానికి రూ. 4,200 చొప్పున నిర్వహణ ఖర్చుల నిమిత్తం రాయితీ అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై కూడా అర్హత మేరకు రాయితీ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట ఒకసారి నాటిన తరువాత దీర్ఘకాలం పాటు దిగుబడిని అందించే పంట అని, రైతులకు నిరంతర ఆదాయ అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేయదలచిన రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి సాగు విధానం, మొక్కల లభ్యత, రాయితీలు మరియు ఇతర ప్రభుత్వ ప్రోత్సాహకాలపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీమతి జ్యోతి, కామారెడ్డి ఉద్యాన అధికారి సుమన్, ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడ్డి, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ మేనేజర్ చంద్రబాబు, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, ఆయిల్ పామ్ సిబ్బంది హిమకుమార్, అరుణ్, శివ, సత్యనారాయణ, కిరణ్, అంబర్‌పేట్ గ్రామ సర్పంచ్, అంబర్‌పేట్ దోమకొండ ఏ ఈ ఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-మహిళా సంఘాల బలోపేతానికి, రైతుల ధాన్య నిల్వకు నూతన భవనాలు ఎంతో ఉపయోగకరం

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లాలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని సూచించారు. బాన్సువాడ నియోజకవర్గంలోని రైతునగర్ గ్రామంలో విబిజి రామ్ పథకం కింద రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామైక్య సంఘం భవనాన్ని, రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన ధాన్య నిల్వ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గ్రామైక్య సంఘం భవనం ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా పనిచేస్తూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బాన్సువాడ నియోజకవర్గం వరి ధాన్యం ఉత్పత్తిలో ముందంజలో ఉందని, బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ తదితర మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోనే ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు నిర్మించిన కేంద్రం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడంతో పాటు, రైతులు మిల్లులు, దళారులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని పేర్కొన్నారు. బాన్సువాడ శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రైతునగర్ గ్రామం ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే, కళ్యాణ మండపానికి అనుబంధ భవన నిర్మాణానికి సహకారం అందించిన దాత నాగేశ్వరరావు సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ అభివృద్ధికి దాతలు, ప్రజలు అందించే సహకారం ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అగ్రోస్ చైర్మన్, ఆర్డీఓ, స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

-పెద్దవంగరలో రూ. 1.43 కోట్లతో నిర్మించిన నూతన పీహెచ్‌సీ భవనం ప్రారంభం

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో శఎ ఫైనాన్స్ నిధులు రూ. 1.43 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవనాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందన్నారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలకూ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్యం అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పెద్దవంగరలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ భవనంతో మండల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. నూతన భవనంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా సేవలందించాలని కోరారు. పీహెచ్‌సీ నిర్మాణానికి విలువైన స్థలాన్ని అందించిన దాతలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం స్థలాన్ని దానం చేయడం అభినందనీయమని, దాతల సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రంగు మురళి, స్థానిక సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెహ్రూ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, మండల నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

దోమకొండలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ నరసయ్య



కామారెడ్డి, నవంబర్ 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని 13 వార్డులో మార్కండేయ మందిరం కాలనీలో ప్రభుత్వ నీళ్లతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ ఐరేని నరసయ్య ఉప సర్పంచ్ బొమ్మన శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు బత్తిని సిద్ధ రాములు ,వార్డు సభ్యులు బి సంతోష్ కుమార్, పాలకుర్తి శేఖర్, ఐరేని రాజేందర్ లతోపాటు మహిళా సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి పలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి శిక్షణలో సర్పంచ్



పాపన్నపేట, నవంబర్ 04: (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్రస్థాయి మహిళా సర్పంచ్ ల మూడు రోజుల శిక్షణ సదస్సు కు మెదక్ జిల్లా నుండి ఇద్దరు మహిళా సర్పంచులకు అవకాశం కల్పించారు. పాపన్నపేట మండలం ఆరేపల్లి గ్రామానికి సర్పంచ్ రజితకు అవకాశం దక్కింది. సమావేశంలో మహిళా సాధికారత గ్రామపంచాయతీ విధులు,నిర్వహణ బాధ్యత పారిశుద్ధ్యం,జలసిరి,బాల్య వివాహాలు, వరకట్నం వంటి విషయాలపై సదస్సులో చర్చించారు.

మత్తు పదార్థాలు తీసుకున్న వ్యక్తులను డి-అడిక్షన్ సెంటర్ కి తరలింపు



పాలకుర్తి నవంబర్ 4(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన సొహైల్ మరియు పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన కౌశిక్ కి గంజాయి ఫర్టిలైజేషన్ టెస్ట్ పాజిటివ్ రావడంతో మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి 15రోజులు జనగాం డి-అడిక్షన్ సెంటర్ కి పంపడం జరిగిందనీ పాలకుర్తి ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఎవరైన చెడు వ్యసనాలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చేర్యలు తీసుకుం టమన్నారు. ఇప్పటి నుంచైనా గంజాయి అలవాటు ఉంటె వారు మానుకోవలని హెచ్చరించారు.. మత్తు పదార్థాలు సేవిస్తున్న, విక్రయిస్తున్న, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారి వివరాలు తెలిసిన వారు ప్రత్యక్షంగా లేదా ఫోన్ ద్వారానైనా తనను సంప్రదిం చవచ్చని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

అన్యాయంపై అక్షర సమరం.. 'తొలి అక్షరం' సరికొత్త సమరభేరి

-తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు

-ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్ ప్రశంసలు

-తొలి అక్షరం దినపత్రిక ముద్రణా సందర్భంగా కేక్ కటింగ్

-హాజరైన తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

ప్రతినిధి వున్నం సారయ్య : సమాజంలోని అన్యాయాలను నిలదీస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా తొలి అక్షరం దినపత్రిక నిరంతరం శ్రమిస్తుంది అని తొలి అక్షరం దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు అన్నారు.నిజాయితీకి నిలువెత్తు రూపంగా పాఠకుల ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక ముద్రణా రూపంలో (ప్రింటింగ్ పేపర్) పాఠకుల ముంగిట్లోకి వస్తున్న శుభసందర్భంగా తొర్రూరు డివిజన్ పరిధిలో బుధవారం పండగ వాతావరణం నెలకొంది. తొర్రూరు డివిజన్ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తొలి అక్షరం దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు సమక్షంలో కేక్ కట్ చేసి జర్నలిస్ట్ సోదరులకు, పత్రిక సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎడిటర్ పస్తం సైదులు మాట్లాడుతూ.. సమాజంలో మరుగున పడుతున్న నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ తొలి అక్షరం జర్నలిస్టులు చేస్తున్న అహర్నిశల శ్రమే తొలి అక్షరం స్వల్ప కాలంలోనే ప్రతి ఇంటికీ చేరడానికి కారణమైందని కొనియాడారు.అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తూ, బాధితుల వైపు నిలబడటమే పాత్రికేయ ధర్మం అని పేర్కొన్నారు.జర్నలిజం విలువలను కాపాడుతూ, ఎక్కడా రాజీ పడకుండా నిష్పక్షపాత వార్తలతో పత్రికను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు తొలి అక్షరం జర్నలిస్టులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

మీడియా రంగంలో సరికొత్త అధ్యాయం: దూలం శ్రీనివాస్ గౌడ్



అక్షరాన్ని సత్యాయుధంగా మలచి, ప్రజా పక్షాన సమరం చేస్తున్న తొలి అక్షరం నేడు ప్రింటింగ్ రూపంలో పాఠకుల చేతుల్లోకి రావడం ఎంతో గర్వకారణం అని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు.ఎడిటర్ పస్తం సైదులు సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతతో తొలి అక్షరం దినపత్రిక ప్రతి ఇంటా నిలిచి మీడియా రంగంలో ఒక సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తుందని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో తొర్రూరు డివిజన్ వర్కింగ్ జర్నలిస్టులు, నన్నపునేని నారాయణ రాజు, పులి సతీష్, తాటికొండ సదాశివరావు, ఇమ్మడి రాంబాబు, లకావత్ యాదగిరి, జిలుకర రాజు, కొండెం అశోక్ రెడ్డి, ఎడ్ల మహేష్, ఎనగందుల సంతోష్, మియాపురం రమాకాంత్, పంజాల శ్రీకాంత్, ఆంజనేయులు, కొమ్మనబోయిన యాకన్న, చౌదవరపు రాము, దేవేందర్, బందు మహేందర్, సిరికొండ విక్రమ్ కుమార్, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో ప్రతినిధి పస్తం సాంబతో పాటు పత్రిక ప్రతినిధులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 04 నవంబర్



గ్రంథాలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీమతి సుహాసిని రెడ్డి తెలిపారు. బుధవారం.జిల్లా గ్రంథాలయ సంస్థ, మెదక్ లో సాధారణ సర్వసభ్య సమావేశం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీమతి సుహాసిని రెడ్డి కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగాసమావేశంలో గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి సంబంధించి దాదాపు 21 అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు అయిన జిల్లా స్థాయి అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారూ . కార్యక్రమంలో భాగంగా పాఠకుల కోసం ఎల్లినో సందర్భంగా నీటి పొదుపు కార్యక్రమంలో భాగంగా నీటి వనరులు సద్వినియోగం చేసుకుంటూ తగిన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఏర్పాటు కార్యక్రమాన్ని గ్రంథాలయంలో మంచి నీటి సౌకర్యం అందించాలని స్వయంగా సంస్థ నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సౌకర్యాన్ని గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మరియు కార్యదర్శి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి గారి సమక్షంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

కరువు ప్రభావిత రైతులకు బ్యాంకుల ద్వారా రుణ ఉపశమన చర్యలు అమలు చేయాలి

-అర్హులైన రైతులకు రుణాల పునర్వ్యవస్థీకరణ, రీషెడ్యూలింగ్, మారటోరియం సదుపాయాలు కల్పించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో కరువు ప్రభావిత మండలాల రైతులకు బ్యాంకుల ద్వారా రుణ ఉపశమన చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ (విపత్తు నిర్వహణ-××) శాఖ జారీ చేసిన జీవో నంబర్ 03, తేదీ 24.10.2026 ప్రకారం కరువు ప్రభావిత ప్రాంతాల రైతులకు అందించాల్సిన బ్యాంకింగ్ సంబంధిత ఉపశమన చర్యలపై బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జుక్కల్, పెద్ద కొడప్గల్, సదాశివనగర్, మద్నూర్ (మొహమ్మద్‌నగర్) మండలాలను మధ్యస్థ తీవ్రతతో కూడిన కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో అర్హులైన రైతులకు పంట రుణాలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాల పునర్వ్యవస్థీకరణ, రుణాల రీషెడ్యూలింగ్, మారటోరియం తదితర వర్తించే ఉపశమన సదుపాయాలను నిబంధనల ప్రకారం కల్పించాలని సూచించారు. రైతులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా బ్యాంకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రైతులు కేవలం వరి సాగుపైనే ఆధారపడకుండా నీటి లభ్యతను బట్టి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన



కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మత్స్య సంపద, గొర్రెలు, మేకలు, పందుల పెంపకం వంటి అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని, వీటికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని బ్యాంకులు అందించాలని సూచించారు. రుణమాఫీ, రుణాల రీషెడ్యూలింగ్, రుణాల పునర్వ్యవస్థీకరణ మధ్య ఉన్న తేడాలను రైతులకు వివరించాలని, అదనపు రుణ సదుపాయాలు, పంటల బీమా పథకాలపై అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లోని రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా బ్యాంకులు, వ్యవసాయ, పశుసంవర్ధక మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి, ఆర్‌బీఐ ఎల్‌డీఓ, వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారులు, డీఆర్‌డీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుదేవ్ ఎంపిక

ధర్మసాగర్, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):



ఖమ్మంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి అండర్-17 బాలుర 400 మీటర్ల పరుగుపందెంలో ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంగారపు ప్రభుదేవ్ ప్రథమ స్థానం సాధించాడు. గంగారపు శ్రీనివాస్ కుమారుడైన ప్రభుదేవ్ ఈ విజయంతో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక య్యాడు. ఈ నెల 12న మధ్యప్ర దేశ్‌లోని శివపురిలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రభుదేవ్‌ను అభినందించి జాతీయస్థాయి లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్‌లో ఘనంగా శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం--2026

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 4 (జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక):

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం--2026 వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవ సామాజిక వర్గానికి సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సదర్ సమ్మేళనం యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ధైర్యసాహసాలు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగ హోదా కల్పించడంతో పాటు వేడుకల నిర్వహణకు రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ సామాజిక వర్గం చేసిన కృషిని ఆయన కొనియాడారు. యాదవులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో యాదవులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మాజీ బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం వేడుకల కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి యాదవ సామాజిక వర్గ ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో యాదవులు హాజరయ్యారు. యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక ఐక్యతను ప్రతిబింబిస్తూ ఈ వేడుకలు హైదరాబాద్‌లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

జాలుబాయి తండాలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 4:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మండలం జాలుబాయి తండా లో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ కొబ్బరికాయ కొట్టి నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, గ్రామపంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తోందని, ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలు అందించేందుకు నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

సిరిసిల్ల 34వ వార్డు పద్మశాలి సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం రిజిస్టర్డ్ నంబరు 590/2025 ఆధ్వర్యంలో 34వ వార్డు నూతన కమిటీని బుధవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి మాదాస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన కమిటీ వివరాలు:

అధ్యక్షులు: గుర్రం సతీష్ (తండ్రి: నరసయ్య)

ఉపాధ్యక్షులు: 1. జక్కని చిరంజీవి (తండ్రి: రాజేశం), 2. వేముల మహేష్ (తండ్రి: రాములు)

ప్రధాన కార్యదర్శి: జక్కని శ్రీధర్ (తండ్రి: నాంపల్లి)

కార్యదర్శి: జక్కని గణేష్ (తండ్రి: నాంపల్లి)

కార్యవర్గ సభ్యులు:

-సూరం భాను (తండ్రి: వెంకట్ రాజం)

-గుండ్లపల్లి మహేష్ (తండ్రి: శేఖర్)

-తెల్ల లక్ష్మణ్ (తండ్రి: పోశెట్టి)

-గడ్డం నరసయ్య (తండ్రి: రామచంద్రం)

-ఎలిగేటి తిరుపతి (తండ్రి: కనుకయ్య)

-రచ్చ కనుకయ్య (తండ్రి: ఐలయ్య)

-గడ్డం వెంకటేశం (తండ్రి: రామచంద్రం)

ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నూతనంగా నియామకమైన 34వ వార్డు కమిటీ తక్షణమే విధుల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. పద్మశాలి సమాజాన్ని ఐక్యంగా ముందుకు నడిపించేందుకు మరియు 34వ వార్డు పరిధిలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ సంఘంలో సభ్యులుగా చేర్పించే బాధ్యతను నూతన కార్యవర్గం సమర్థవంతంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతికి మరియు సంక్షేమానికి నూతన కమిటీ ఎల్లవేళలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ది బొంబాయి ఆంధ్ర మహాసభ నూతన కార్యవర్గానికి 'తెలంగాణ' పత్రిక యాజమాన్యం అభినందనలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా నూతన కార్యవర్గ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన విజేతలందరికీ 'తెలంగాణ' పత్రిక యాజమాన్యం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు.

విజేతల వివరాలు:

అధ్యక్షులు: ఎం కొండా రెడ్డి

ప్రధాన కార్యదర్శి: యాపురం వెంకటేశ్వర్ నరసయ్య

కోశాధికారి: తల్లా నరేష్ శిల్పింగ్

ఉపాధ్యక్షులు: కుచాన బాలకిషన్ నారాయణ, భోగ సదానంద్ గంగాధర్, అల్లె సంజయ్ అశోక్

సంయుక్త కార్యదర్శులు: జక్కని శ్రీనివాస్ పాపయ్య, తాటికొండ మోతిరామ్ లక్ష్మణ్, గుజ్జేటి కృపేందర్ గంగాధర్ ట్రస్టీలు: వాసల శ్రీహరి లక్ష్మణ్, నడిమెట్ల ఎల్లప్ప, రాపెల్లి పరమేశ్వర్, షేకెల్లి రాములు బుచయ్య కమిటీ సభ్యులు: చాప ముకేష్ పరమేశ్వర్, చిలివెరి చంద్రశేఖర్, ఎక్కల్దేవి గణేష్ రాజారాం, ఆరవ ప్రత్యూష, అల్లె శ్రీనివాస్ శంకరయ్య, పొన్న శ్రీనివాసులు వెంకటయ్య, ఆలిచెట్టి జనార్ధన్ నరసయ్య, సుంకర ప్రభాకర్ లస్మయ్య, ఆరుట్ల మల్లయ్య నారాయణ్ నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులు సంస్థ పురోగతికి, తెలుగు ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెలంగాణ పత్రిక యాజమాన్యం ఆకాంక్షిస్తోంది.

వరద నీటిలో 10 మంది ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది గల్లంతు

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వరద నీటిలో చిక్కుకున్న మత్స్యకారులను కాపాడేందుకు రెండు పడవల్లో వెళ్లి గల్లంతైన ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఏడుగురు మత్స్యకారుల్లో నలుగురిని కాపాడి, మిగతా ముగ్గురిని కాపాడేందుకు వెళ్లిన సమయంలో ప్రమాదం వరద ఉద్ధృతి పెరుగుతుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న అధికారులు

శాకినాకా పైప్‌లైన్ ప్రాంతంలో ఘనంగా పరిశుభ్రతా కార్యక్రమం: ఎమ్మెల్యే దిలీప్ మామా లాండే పిలుపు





తెలంగాణ పత్రిక ప్రతినిధి ముంబై

చాందివాలి శాసనసభ నియోజకవర్గం, 158వ వార్డు పరిధిలోని శాకినాకా పైప్‌లైన్ ప్రాంతంలో బుధవారం ఉదయం పరిశుభ్రతా కార్యక్రమం (స్వచ్ఛతా అభియాన్) నిర్వహించారు. బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో ఈ ప్రాంతాన్ని సమగ్రంగా పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో చాందివాలి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) దిలీప్ మామా లాండే, స్థానిక నాయకులు సాగర్ తుళస్కర్ మరియు పలువురు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దిలీప్ మామా లాండే మాట్లాడుతూ... రహదారి నడుమ ఉన్న డివైడర్లలో నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ, వాటిని ఎంతో జాగ్రత్తగా సంరక్షించి పెంచాలని ప్రజలకు సూచించారు. పరిసరాల పరిశుభ్రత మరియు పచ్చదనం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రవర్తన సరికాదు: ఎన్. రాంచందర్‌రావు



తెలంగాణ పత్రిక , (నవంబరు 4) హైదరాబాద్ :

లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ ప్రవర్తన ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై రాహుల్‌గాంధీకి నిజంగా విశ్వాసం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి సభలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన బాధ్యతను విస్మరించి, పార్లమెంటు వెలుపల చర్చలకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) సహా పలు అంశాలపై చర్చకు రావాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారని రాంచందర్‌రావు గుర్తుచేశారు. అయితే పార్లమెంటులో చర్చించడానికి ముందుకు రాకుండా ఇతర వేదికలపై చర్చకు సిద్ధమవు తాననడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. దేశ చరిత్రలో ప్రజాస్వామ్య వ్యవస్థను, పార్లమెంటరీ సంప్రదాయాలను అర్థం చేసుకోలేని అసమర్థ ప్రతిపక్ష నేతను చూడలేదంటూ రాహుల్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు విదేశీ సంబ ంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ, చైనాతో ఆ పార్టీ చేసు కున్న ఒప్పందాలపై కూడా పార్లమెంటు వేదికగా చర్చ జరగాలని అన్నారు. విదేశీ సంబంధాలపై ఉన్న ఆరో పణలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రభు త్వాన్ని ప్రశ్నించడం, విధానాలను విమర్శించడం, పార్లమెం టులో చర్చించడం ప్రతిపక్ష నేత ప్రధాన బాధ్యతలని రాంచందర్‌రావు అన్నారు. రాహుల్ గాంధీ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదని విమర్శించారు. మరోవైపు, ప్రతిపక్షాలపై దేశవ్యతిరేక ముద్ర వేస్తున్నారన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమని రాహుల్‌గాంధీ సవాల్ చేసిన నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ విమర్శలు మరింత తీవ్రమయ్యాయి.

హైదరాబాద్‌లో భారీ వర్షాలకు అవకాశం.. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



తెలంగాణ పత్రిక, (నవంబరు 4) హైదరాబాద్ :

తెలంగాణలో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హైదరా బాద్ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన మురాను తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే పలు జిల్లాల్లో కురిసిన వర్షాలతో సాధారణ జనజీవనం ప్రభావిత మవుతుం డగా, మరోసారి వర్ష సూచన ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. నవంబరు 4న తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ తదితర ప్రాంతాల్లో వర్షాల ప్రభావం ఉండవచ్చని హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరు పులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. మురాసు తుపాను ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటిన అనంతరం బలహీనపడినప్పటికీ, దాని ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు, రహదా రులపై నీరు నిలిచే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు తీసుకో వాలని అధికారులు సూచిస్తున్నారు. హైదరాబా ద్‌లోనూ మేఘావృత వాతావరణం కొనసాగడంతో పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకూడదని నిపుణులు సూచిస్తున్నారు. నీరు నిలిచిన రహదారుల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప వర్షం సమయంలో బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. వాతావరణ శాఖ విడుదల చేసే తాజా సూచనలను ప్రజలు ఎప్పటిక ప్పుడు గమనించాలని అధికారులు కోరుతున్నారు.

కదులుతున్న బస్సులోంచి తోసివేత.. పది రోజుల పోరాటం తర్వాత కండక్టర్ మృతి



తెలంగాణ పత్రిక, (నవంబరు 4) హైదరాబాద్ :

టికెట్ చిల్లర విషయంలో జరిగిన వివాదం ఓ మహి ళా ఆర్టీసీ కండక్టర్ ప్రాణాలను బలిగొంది. ప్రయా ణికురాలు కదులుతున్న బస్సులోంచి తోసేయడంతో తీవ్రంగా గాయపడిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) చికిత్స పొందుతూ మృతి చెందారు. సుమారు పది రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఆమె నవంబరు 3న హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది. మణుగూరు డిపోకు చెందిన ప్రవళిక అక్టోబరు 25న మణుగూరు నుంచి భద్రాచలం వెళ్లే పల్లె వెలుగు బస్సులో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ మహిళ తన కుమారుడితో కలిసి బస్సు ఎక్కింది. కుమారుడి టికెట్ విషయంలో కండక్టర్‌తో ఆమెకు వాగ్వాదం జరిగింది. ప్రయాణికురాలు రూ.100 నోటు ఇవ్వగా, టికెట్ ధర చెల్లించిన అనంతరం మిగిలిన చిల్లర విషయంలో ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది. చిల్లర అందుబాటులో లేకపోవడంతో దిగే సమయంలో మిగిలిన డబ్బులు తీసుకోవాలని ప్రవళిక సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అశ్వాపురం మండలం మిట్టగూడెం సమీపంలో బస్సు వెళ్తుండగా వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది. ఆగ్రహానికి గురైన ప్రయాణికురాలు ప్రవళికను కదులుతున్న బస్సులోంచి కిందకు తోసినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుపై పడిపోయిన ఆమె కాళ్లపై నుంచి బస్సు వెనుక చక్రాలు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. తొలుత భద్రాచలంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని సాయిసంజీవని ఆసుపత్రికి తరలిం చారు. వైద్యులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఆమె ప్రాణాలను కాపాడలేకపోయారు. ప్రవళిక మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా కుటుంబ సభ్యులను పరామ ర్శించి సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం, తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మరోవైపు, నిందితురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగ సంఘా లు డిమాండ్ చేశాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యోగులు నిరసనలు చేపట్టి బస్సుల బంద్‌కు పిలుపునిచ్చారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బందికి భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది